# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 07 నవంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 180 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:13 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : ధ్వజ యోగము, ఫలితము: కార్యజయం , స్త్రీ సౌఖ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మాజీసర్పంచ్‌ల సమస్యలుపట్టవా?

ప్రభుత్వాన్నిప్రశ్నించిన బండి

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సర్పంచ్‌లు తమ సమస్యల పట్ల ఆందోళన చేస్తుంటే పట్టించుకోరా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## రాజకీయ లబ్దికోసమే కులగణన

### కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఏలేటి

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): భాజపా కులగణనకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కేవలం కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసమే కులగణన చేస్తున్నారని ఆయన విమర్శించారు. దీనిపై ప్రభుత్వానికి

మిగతా 2లో..

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్



## భారీమెజార్టీతో రెండోసారి గెలుపు

- కమలా హ్యారిస్‌పై ఆధిక్యం ప్రదర్శన
- నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- ట్రంప్‌కు కలిసివచ్చిన బైడెన్ వైఫల్యాలు
- చరిత్ర సృష్టించిన డొనాల్డ్ ట్రంప్
- 130 ఏళ్ల తరవాత మూడోసారి పోటీలో విజయం
- నా గెలుపు రాజకీయ విక్టరీ
- రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్
- ట్రంప్ గెలుపుతో భారత్ బంధం మరింత బలోపేతం
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

న్యూయార్క్,నవంబర్6(ప్రజాజ్యోతి): సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి. అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్ధాన్ని

మిగతా 2లో..

**అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెరికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు.**

## నైపుణ్య శిక్షణ అందించేందుకు
# స్కిల్స్‌వర్సిటీ



### దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే
### విద్యార్థులతో ముఖాముఖిలో సిఎం రేవంత్

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు

మిగతా 2లో..

## గవర్నర్‌తో సిఎం రేవంత్ భేటీ

### కులగణనపై వివరించిన సిఎం

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం రాజ్‌భవన్‌లో సమావేశమయ్యారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా గవర్నర్ వర్మకు ఆయన తెలిపారు. దేశానికి రోల్ మోడల్‌గా నిలిచేలా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో సీఎం రేవంత్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీతోపాటు ఎంపీలు బలరాం నాయక్,

మిగతా 12లో..



## తెలంగాణలో కులగణన సర్వే
# ప్రారంభం

### సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
### దుష్ప్రచారాలను నమ్మొద్దని హితవు
### జీహెచ్‌ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం



**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.**

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

మిగతా 2లో..

## కేశవాపూర్ రిజర్వాయర్
# టెండర్ రద్దు

### గోదావరి జలాల తరలింపులో కీలక నిర్ణయం
### గండిపేట, హిమాయత్ సాగర్‌లకు గోదావరి జలాల తరలింపు
### కేశవాపూర్ రిజర్వాయర్ టెండర్ రద్దుచేసిన ప్రభుత్వం



హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించనున్నారు. అక్కడి నుంచి ఘన్‌పూర్ మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా ప్లాన్‌ను సిద్ధం చేశారు. అయితే ఆరేం÷–లదై పనులు ప్రారంభంకానీ పరిస్థితి. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు.

మిగతా 12లో..

**గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది.**

## మామునూరు ఎయిర్‌పోర్టుకు
# ఇక మహర్దశ

### పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా నిర్మాణం అధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): మామునూరుకు ఇక మహర్దశ పట్టనుంది. దీనిని పూర్తిస్థాయి ఎయిర్‌పోర్టుగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. దీంతో ఈ ప్రాంత ప్రజల అవసరాలతో పాటు, పర్యాటకంగా మంచి ఫలితం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. వరంగల్‌లోని మామునూర్ ఎయిర్ పోర్ట్ కోసం భూసేకరణను త్వరితగతిన పూర్తిచేసి.. మూడేళ్లలో విమానాశ్రయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

మిగతా 12లో..

## హైడ్రా నిర్మాణాలకు అనుమతి ఇవ్వదు

### బ్యాంకర్లు ఆందోళన చెందాల్సిన పనిలేదు స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్‌ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు

మిగతా 2లో..

## రోడ్ల మరమ్మతులో ఇంత నిర్లక్ష్యమా

### అధికారుల తీరుపై కోమటిరెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే రిపేర్లు చేయకుండా నిర్లక్ష్యం చేయడం ఎందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్అండ్ బీ ఆఫీసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్అండ్ బీ అధికారులతో రివ్యూ మీటింగ్‌లో అధికారుల తీరుపై మండిపడ్డారు. నిద్రమత్తు వీడి..దెబ్బతిన్న రోడ్లను వెంటనే రిపేర్లు చేయాలని ఆదేశించారు. మాటలు వద్దని రిజల్ట్

మిగతా 2లో..

## ఈ ప్రభుత్వం అశాశ్వతం..
# మేమే శాశ్వతం

- వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే
- ఆడించినట్లు ఆడితే చర్యలు తీసుకుంటాం
- కేటీఆర్ ఘాటు హెచ్చరికలు




హైదరాబాద్,నవంబర్6(ప్రజాజ్యోతి): ఈ ప్రభుత్వం అశాశ్వతం..మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మెగా కృష్ణారెడ్డి

మిగతా 2లో..

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కౌటాల విద్యార్థి ఎంపిక

కౌటాల నవంబర్ 7 ప్రజాజ్యోతి :
కౌటాల మండలం ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జడ్పీహెచ్ఎస్ కౌటాల పాఠశాల 9వ తరగతి విద్యార్థి బన్నీత్ ఎంపికయ్యాడని ఆ పాఠశాల



ప్రధానోపాధ్యాయులు నారాయణ సింగ్ ఫిజికల్ డైరెక్టర్ హరికృష్ణ తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని రేసోనన్స్ వరల్డ్ పాఠశాలలో జరిగిన జోనల్ లెవెల్ అండర్ 17 కబడ్డీ పోటీల్లో అద్భుత ఆట తీరును ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని నవంబర్ 7 నుండి 9 వరకు యాదాద్రి భువనగిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడన్నారు. విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు రామ్ చందర్, శ్యామ్ రావు, రమేష్, రాయిస్ అహ్మద్, కవిత, సత్యనారాయణ, సంధ్యారాణి, నరసింహ చారి, విఠల్, యేసుమణి, సింధు, విజయ్ సింగ్, అభినందించారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు యువకులు, మహిళలు

బెల్లంపల్లి, నవంబర్ 07(ప్రజాజ్యోతి):
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం 2 వ వార్డులో బెల్లంపల్లి టౌన్ యూత్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో పలు వార్డులకు చెందిన గుడిసెల మనోహర్ (మణి)





మరియు శ్రీను యూత్ బుధవారం రోజున దాదాపు 200 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య కండువ కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏది కూడా నెరవేర్చడం లేదని,కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు విస్కు చెంది ఉన్నారని, అంతేకాక ఇది ఆరంభం మాత్రమే ఇంకా బిఆర్ఎస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ , పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ , టిఆర్ఎస్వి జిల్లా ప్రెసిడెంట్ బడికల శ్రావణ్ , మాజీ ఎంపీపీ శ్రీనివాస్ ,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి అలీ బాయ్ ,16వ వార్డు ప్రెసిడెంట్ మదెల గోపి ,15 వ వార్డ్ ప్రెసిడెంట్ పైడి మల్ల చంద్రశేఖర్ , తదితర నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## 11 వరకు డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంపు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్

బెల్లంపల్లి, నవంబర్ 07(ప్రజా జ్యోతి)
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 1, 3, 5వ సెమిస్టర్ల రెగ్యులర్ మరియు బ్యాక్లాగ్ పరీక్ష ఫీజులను చెల్లించడానికి గడువును ఈనెల 11వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పరీక్షల నిర్వహణ




అధికారిని రేష్మ ఎం ఏ, తెలిపారు. ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఫీజు గడువు చెల్లింపు తేదీలను పొడిగించారని పేర్కొన్నారు. పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 11వ తేదీ వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని వివరించారు. కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న మరియు విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని బ్యాక్లాగ్ పరీక్షలు రాయాలనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ విషయమై కళాశాల కార్యాలయంలో పని దినాల్లో, పని వేళల్లో సంప్రదించాలని కోరారు. ఫీజులు చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలను కళాశాల కార్యాలయంలో అందజేయాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పరీక్షల నిర్వహణ అధికారిని ఎంఏ రేష్మ సూచించారు. మరిన్ని వివరాలకు ఈ నెంబర్లో 9959269975 సంప్రదించగలరని కోరారు.

## జనహిత అన్నపూర్ణ 290వ సారి అన్నదాన కార్యక్రమం

బెల్లంపల్లి, నవంబర్ 07(ప్రజాజ్యోతి):
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 290 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో



జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 290 వ సారి దాత జనహిత సేవా సమితి శ్రేయోభిలాషి పేరు తెలపడం ఇష్టం లేని గుప్త దాత యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, బియ్యాల గణేష్,కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి సమత-శ్రీధర్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలి: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

ముధోల్, నవంబర్ 6(ప్రజాజ్యోతి):
మత్స్యకారుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలిని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం గడ్డేన్న వాగు ప్రాజెక్టకులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప



పిల్లలు వదిలే కార్యక్రమన్నీ చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం 13లక్షల ఇరవై వేలచేప పిల్లలను ప్రభుత్వం 100% శాతం రాయితీతో పంపిణీ చేశారు, ఈ సారి ప్రభుత్వం ప్రాజెక్ట్ కు 25 లక్షల చేప పిల్లలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మత్స్యకారుల పక్షన పోరాడుతున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో 364 చెరువుల్లో ముడుకోట్ల 25లక్షల చేప పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి మరింత రాయితీ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పంపిణీ ప్రక్రియ ఆలస్యంమైనందుకు అధికారులు త్వరితగతిన చెరువుల్లో చేప పిల్లలను వదలాలని,వారికి మత్స్యసంపద జీవనధారమని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ఎడి తోపాటు, మత్స్యకార సంఘం నాయకులు, కౌన్సిలర్లు గౌతమ్ పింగ్లే, రావుల సువర్ణ పోశెట్టి,పి ఎ సి ఎస్ డైరెక్టర్ శ్రీనివాస్,మాజీ ఎంపీపీ అబ్దుల్ రాజాక్,నాయకులు సోలంకీ భీంరావు,రమేష్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ తోట లింగురమ్ ,బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లేశ్ ,నాయకులు తుమ్మల దత్తు తదితరులు పాల్గొన్నారు.

## రామారావు సేవాభాయ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన ప్రేమ్ సింగ్ మహారాజ్

నార్నూర్ నవంబర్ 06(ప్రజా జ్యోతి ):
మండలం లోని మల్లంగి తండాలో గుట్టుమీద సేవాలాల్ టెక్డి పద్మశ్రీ డాక్టర్ తపస్వి బాలక బ్రహ్మచారి శ్రీ రామారావు సేవాభాయ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన శ్రీ సంత్ సేవాలాల్ దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహారాజ్ ఈ విగ్రహ దివ్య శ్రీ ఫౌండేషన్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చైర్మన్ ధారావత్ ప్రవీణ్ నాయక్ అధ్యర్యంలో నడుస్తున్న పనిని అభినందించారు సేవాలాల్ మహారాజ్ యాడి జగదాంబ బాలక బ్రహ్మచారి శ్రీ రామారావు మహారాజ్ చంద్రుడు - సూర్యుడు ఉన్నంతవరకు భగవంతుడు ఏదో ఒక రూపంలో వచ్చి నీ బాధ నుంచి విముక్తి కలిగిస్తుంది నీ పేరు నిలుస్తుంది భవిష్యత్తు కాలంలో ఉన్నత స్థాయికి ఎదుగుతావని దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహారాజ్ అన్నారు.



## పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4200 ఎకరాలకు సాగునీరు

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

నవంబర్ 6 ముధోల్ (ప్రజా జ్యోతి)
పిప్రిలిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4200 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలియజేశారు. బుధవారం లోకేశ్వరం మండలం లోని పిప్రి గ్రామం లో పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా అయన



మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో 58కోట్లు మంజూరు కాగా అప్పటి పాలకులు పట్టించుకోలేదన్నారు. పిప్రి పేరున ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ఆ గ్రామానికే నిధులు కేటాయించ లేదన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు ప్రభుత్వం తో కొట్లాడి అదనంగా 19 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానన్నారు.మొత్తం 77 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపడతా మన్నారు.. రైతంగా సంక్షేమమే తన ధ్యేయమని తలాపున ఉన్న గోదావరి జలాలను వినియోగించుకోని మన ప్రాంతం సస్యశ్యామలం అయ్యేందుకు ముందుకు సాగుతానన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిస్థాయిలో పూర్తయితే పిప్రి,లోకేశ్వరం, నగర్ బాగాపూర్, ధర్మోరా, గోడిసేరా, రాయపూర్ కాండ్లి, మోలా గ్రామాల్లో 4200 ఎకరాల భూమికి సాగునీరు అందుతుందన్నారు. ప్రతి గుంటకు సాగునీరు అందించడమే తన ధ్యే యమన్నారు. ఇప్పటివరకు పాలకులు సాగునీటిపై దృష్టి సారించకపోవడం మన దురదృష్టం అన్నారు. రైతులంతా సంఘటితంగా ఉండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతరం పిప్రి గ్రామస్తుల ఎమ్మెల్యే కు సత్కారం చేశారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిప్రి గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా



సాగునీరు అందించడానికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రభుత్వం నుండి అదనంగా 19 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా స్వాగతించి, సత్కరించారు.ఎమ్మెల్యే చొరవతో తమ చిరకాల వాంఛ తీరిందని, 400 ఎకరాలకు సాగునీరు అందితే తమగ్రామం సస్యశ్యామలమవుతుందన్నారు. నిధులు మంజూరు చేయించిన పటేల్ కు రైతాంగం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ అపర భగీరథు డి లా వ్యవహరిస్తూ సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం ఇక్కడి రైతులు చేసుకున్న అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ,నవంబర్ 6 ,( ప్రజాజ్యోతి ).
ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి



కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. మామడ మండలం న్యూ సాంగ్వి లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ



పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ, జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ మహిళల మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి

కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ,నవంబర్ 6 ,( ప్రజాజ్యోతి ).
నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో గర్భస్థ మరణాలపై వైద్యశాఖ అధికారులతో కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భం దాల్చిన వెంటనే మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి, హై రిస్క్ గర్భిణులను గుర్తించాలన్నారు.



అవసరమైన మందులను అందించాలని తెలిపారు. హై రిస్క్ గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉంచి, అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో నమోదైన గర్భస్థ మహిళల మరణాల గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హై రిస్క్ గర్భిణులను ఫోన్ల ద్వారా సంప్రదించి వారి ఆరోగ్యంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటికి తగిన సూచనలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి సరిపడిన వైద్య సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు. వైద్యాధికారుల సమన్వయ సహకారంతో జిల్లాలో గర్భస్థ మరణాలను నియంత్రించాలన్నారు. ప్రతి గర్భిణీ మహిళకు ఆరోగ్యం, పోషక ఆహార ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. రక్తహీనత నివారణ అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలలో హృద్రోగాల నిర్ధారణకై సంబంధిత 2%ఐ% ఎకో పరీక్ష నిర్వహించేందుకు అవసరమగు సామాగ్రిని సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, వైద్యాధికారులు శ్రీనివాస్, సురేష్, సౌమ్య, సరోజ, నయన రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గూడెంలో భక్తుల సందడి

దండేపల్లి,ప్రజాజ్యోతి : తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక మాసం బుధవారం పంచమి తిథి కావడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాల నుంచి





భక్తులు భారీగా తరలి వచ్చారు. వందలాది మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతల చేసుకున్నార.భక్తులకు తాగునీతి వసతి, ఇతర సౌకర్యాలు కల్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఏర్పాట్లు చేసారు.

## ఘనంగా అండర్-14 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్

దండేపల్లి,ప్రజాజ్యోతి :
మంచిర్యాల స్కూల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అండర్-14 బాలబాలికల వాలీబాల్ టోర్నమెంట్ బుధవారం తాళ్లపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించారు. పిల్లలు ఆటలతో అలరించారు. వివిధ పాఠశాలల నుంచి 26 బాలుల జట్లు





12బాలికల జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ,ఆటలు విద్యార్థులకు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని ఈ టోర్నమెంట్ పాఠశాల లో నిర్వహించడం అభినందనీయం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిరంగి సుదర్శన్,ఫణి రాజా,మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, కంది సతీష్, పుట్టపాక తిరుపతి, రాజమౌళి,మురళీధర్, విజయలక్ష్మి, ప్రభావతి, నరేందుల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

దండేపల్లి.ప్రజాజ్యోతి :
దండేపల్లి మండలంలోని మెదరిపేట ఉదయం వాకర్స్ అసోసియేషన్స్ సభ్యులకు బుదవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, మదాంశెట్టి.మల్లికార్జున్ మాట్లాడుతూ,మనం




రోజూ తినే ఆహారాని బట్టి షుగర్ వ్యాధి వస్తుందని,దాన్ని నివరించుకోవడం సులభం అన్నారు,మనిషికి ప్రతి రోజు ఉదయం వాకిగ్ అవసరం ఉంది కాబట్టి, వాకింగ్ తో పాటు మనం తినే ఆహారం తీసుకోవడంలో జాగ్రత్త పాటించాలన్నారు. షుగర్ లెవల్ పరీక్షలు ఎవరైన చేయించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్. ఎం రమేష్.ల్యాబ్ టెక్నీషియన్. మొరుపుటల.మల్లేష్,వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు. మైదం. రమేష్.కార్యదర్శి. ముత్తినేని. బుచ్చన్న. సభ్యులు.మైలరాపు. సత్యనారాయణ. బద్రి శ్రీనివాస్. గోపాల్, బంగారు, లక్ష్మణ్, చందు,సంతోష్, రాజన్న.తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు అందించని అధికారులు

బెల్లంపల్లి, నవంబర్ 07(ప్రజా జ్యోతి)




తులం బంగారం విషయం దేవుడెరుగు, అందివచ్చిన కళ్యాణలక్ష్మి చెక్కులను అందించని రెవెన్యూ అధికారులు ఎమ్మెల్యే రాక కోసం ఆడబిడ్డల ఎదురు చూపులు బుధవారం రోజున ఎంసిపిఐ(యు) పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ ద్దాపు 15 రోజుల క్రితం కళ్యాణ లక్ష్మి చెక్కులు తాసీల్దార్ కార్యాలయంకు వచ్చాయని, ప్రతి రోజు పదుల సంఖ్యలో బాధితులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని,తాసిల్దార్ పట్టించుకోకుండా ఎమ్మెల్యే ప్రోగ్రాం పెట్టి చెక్కులు ఇస్తామని చెప్పడం బాధాకరమని, గత కొన్ని నెలల నుండి ఎదురుచూస్తున్న చెక్కులు వచ్చిన తహసిల్దార్ కార్యాలయంలో పెట్టుకొని ఎమ్మెల్యే ప్రోగ్రాం కోసం వేచి చూడడం సబబు కాదని,అధికార పార్టీ జపం పాటించరాదని,వెంటనే కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, మహిళా జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మి, కంపల్లి రాధా, కామర పద్మ, ఆరెపల్లి సతీష్, రాజు, నిఖిల్, హర్షవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికునికి గాయాలు.

(ప్రజా జ్యోతి )వంగూరు నవంబర్



చారగొండ గ్రామానికి చెందిన వెంకటయ్య గౌడ్ తాటిచెట్టు పైకి ఎక్కి తాటికళ్ళు గీస్తుండగా జారి కింద పడి నడుములు విరిగినాయి గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకున్న 108 వాహన సిబ్బంది పైలెట్ శ్రీశైలం ఇఎంటి వెంకటేష్ చికిత్స అందిస్తూ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలియజేశారు

## మహారాష్ట్ర దీగ్రస్ నియోజకవర్గం పార్టీ పెద్దలతో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నవంబర్0(ప్రజా జ్యోతి): మహారాష్ట్ర రాష్ట్రం యావత్మా ల్ జిల్లా ఎంపీ.సంజయ దేశముఖ్ పవన్ జైస్వాల్ ను దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త తెలంగాణ రాష్ట్రం వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే. తూడి



మేఘారెడ్డి మర్యాదపూర్వక కంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ఇరువురు దీగ్రస్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు.ఎన్నికల ప్రచారానికి కేవలం 15 రోజులే మిగిలి ఉందని వ్యూహాత్మక ప్రచార నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాణిక్ రావు ఠాక్రే ను భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పెద్దలు, శివసేన పార్టీ పెద్దలు ఉద్ధౌఠాక్రే, ఎన్ సిపి పార్టీ పెద్దలు శరద్ పవర్ మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న ఇంటింటి ప్రచారం

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 06(ప్రజా జ్యోతి): దీగ్రస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం జోరందుకుంది.దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తగా నియమింపబడ్డ ఎమ్మెల్యే.అలయన్స్ పార్టీలైన



శివసేన, ఎన్సీపీ పార్టీ పెద్దలతో కలిసి తమ అభ్యర్థి మాణిక్ రావ్ ఠాక్రే ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు.హస్తం గుర్తుకే తమ విలువైన ఓటు వేసి కాంగ్రెస్, శివసేన, ఎన్సీపీ ఉమ్మడి అభ్యర్థి అయిన మాణిక్ రావ్ ఠాక్రే ను గెలిపించాలని ఓటరు మహాశయులను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో అలయన్స్ పార్టీల పెద్దలు తెలంగాణ రాష్ట్ర నాగర్ కర్నూల్ ఎంపీ.డాక్టర్ మల్లు రవి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

వనపర్తి రూరల్, నవంబర్ 06(ప్రజా జ్యోతి): విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా బిసి అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు.బుధవారం ఉదయం జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బిసి ఏ, బి, మరియు బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు.విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా నీరు నిలువకుండా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా అవసరమని అన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు చలి జ్వరం సంబంధించిన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ రాచాల రష్మిక రెడ్డి, వైద్య సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. అంజనేయులు, ఎస్. నరేందర్ రెడ్డి వసతి గృహ సిబ్బంది, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి నవంబర్06: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు



నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.

బుధవారం నారాయణపేట మండలంలోని జాజాపూర్ తో పాటు ధన్వాడ మండల కేంద్రంలో సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు సర్వే చేస్తున్న ప్రక్రియను ఆమె పర్యవేక్షించారు. నారాయణపేట మండలంలోని జాజాపూర్ లో రెండు ఇళ్లు, ధన్వాడ మండల కేంద్రంలో మరో రెండు ఇళ్ళల్లో కొనసాగుతున్న సర్వేను క్షుణ్ణంగా ఆమె పరిశీలించి, ఏమైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయా? అని ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఇళ్ల కు స్టిక్కర్లు వేయడం పూర్తవుతుందని అడిగారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటలలోపు ప్రజలు ఇళ్ల వద్దే ఉంటారని, ఆ సమయంలో సర్వే సజావుగా కొనసాగే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్ కు విన్నవించారు. సమయ అనుకూలతను బట్టి అందుబాటులో ఉన్న ఎన్యుమరేటర్ల ర్వే చేపట్టాలని ఆమె సూచించారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇండ్లను సందర్శించి, స్టిక్కర్లు వేసి ఇండ్ల జాబితా రూపొందించడం జరుగుతుందని అనంతరం ఈనెల 9 నుంచి సర్వేకు ప్రభుత్వం రూపొందించిన 75 కాలాంశాలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లో సర్వే మొదలు పెట్టాలని, సర్వే గురించి గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలన్నారు. ఎన్యూమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికీ స్టికర్లు వేయాలని సూచించారు. సర్వేలో భాగంగా ఇళ్లకు వేస్తున్న నంబర్లను సరిగా వేయాలన్నారు. కాగా సమగ్ర సర్వే కు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదార్ పాస్ బుక్ వాటి వి సిద్ధంగా ఉంచుకొని ఎన్యుమరేటర్లకు



అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపి, ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. డేటాను నమోదు చేయడానికి అవసరమైన కంప్యూటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని,సర్వే ఫారాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తగా భద్రపరచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మొఘలాప్ప,నారాయణపేట ఎంపీడీవో వినోద్, ధన్వాడ ఎంపీడీవో సాయి ప్రకాష్, తహసిల్దార్ సింధుజ, మండల ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఊడ్చే మిషన్ ఉఫ్..



**వనపర్తిలో పని చేయకుండానే**

**దుమ్ముపట్టిపోతున్న స్వీపింగ్ మిషన్**

**రూ. 65లక్షలతో 2020లో కొనుగోలు**

**ప్రారంభం నుంచే రిపేర్లు..**

**నిప్పు పెట్టి ఏడాదవుతున్నా.. తెలియని కారణాలు**

**ఇప్పటికీ వినియోగంలోకి రాని వాహనం**

వనపర్తి, ప్రతినిధి,నవంబర్ 06(ప్రజా జ్యోతి): కార్మికులపై పనిభారం తగ్గించడం, పారిశుధ్యం కోసం ఖర్చు చేస్తున్న నిధులను ఆదా చేయడం కోసం వనపర్తి మునిసిపాలిటీ నాలుగేళ్ల క్రితం స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఆ మిషన్ పనితీరు మూన్నాళ్ల ముచ్చటగానే మారింది. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల ఉదాసీన వైఖరి కారణంగా పట్టుమని పది రోజులు కూడా నడవకుండానే మిషన్ పలుమార్లు మరమ్మతులకు గురైంది. మరమ్మతునకు గురైన సందర్భాల్లో మునిసిపాలిటీ అధికారులు, పాలకవర్గంపై పలు విమర్శలు వచ్చాయి. కొత్త మిషన్ కొనుగోలు చేస్తున్నామనే పేరుతో.. పాత మిషన్ కొనుగోలు చేశారని, అందుకే ఎప్పుడూ రిపేర్లకు గురవుతుందని పలువురు కౌన్సిలర్లు ఆరోపించారు. వారి ఆరోపణలకు బలం చేకూర్చేలా పలు ఘటనలు కూడా జరిగాయి.అయితే గతంలో స్వీపింగ్ మిషన్‌ను పాత మునిసిపాలిటీ వద్ద పార్కింగ్‌లో ఉంచగా.. అగంతకులు నిప్పు పెట్టారు. ఆ సమయంలో కూడా అనేక ఆరోపణలు వచ్చాయి. మిషన్ తగులపడటం యాధృచ్ఛికం కాదని, కొందరు కావాలనే కుట్ర చేశారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఎవరు నిప్పు పెట్టారు? ఏ కారణంతో మిషన్ తగలబడిందనే విషయాలను తేల్చకపోవడం గమనార్హం. అప్పుడు.. ముంబై నుంచి టెక్నిషియన్లు వచ్చి చూసి అంచనాలు వేసిన తర్వాత, మరమ్మతు చేసి వినియోగంలోకి తెస్తామని మునిసిపల్ అధికారులు చెప్పారు. కానీ ఆ మిషన్ మరమ్మతులకు గురవుతు వస్తోంది. మిషన్ కాలిపోయిన తర్వాత ఎన్నికల హడావిడి మొదలు కావడంతో మునిసిపాలిటీపై ఎవరి దృష్టి పడకపోడలేదు. ఆ తర్వాత ఇప్పటికి మిషన్‌ను వినియోగంలోకి తేకపోవడాన్ని చూస్తే మునిసిపాలిటీ పాలకవర్గంతోపాటు అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. గతంలో తాత్కాలికంగా వినియోగించుకున్న భవనాన్ని ఖాళీ చేసి.. మునిసిపాలిటీని సొంత భవనంలోకి మార్చారు. ఆ తర్వాత స్వీపింగ్ మిషన్ పాత ఆర్అండ్‌బీ గెస్ట్ హౌజ్ వద్ద ఉంచగా, ప్రస్తుతం దుమ్ము పట్టిపోతోంది. మునిసిపాలిటీని సొంత భవనంలోకి మార్చిన సమయంలో కేవలం వాస్తు కోసమే రూ.లక్షలు ఖర్చు చేసి, మార్పులు చేసిన పాలకవర్గ పెద్దలు.. ప్రజలకు ఉపయోగపడే స్వీపింగ్ మిషన్‌ను మాత్రం ఇప్పటివరకు అందుబాటులోకి తేలేకపోయారు.

ఆది నుంచీ విమర్శలే..

వనపర్తి మేజర్ మునిసిపాలిటీ. సుమారు లక్ష



జనాభా ఉన్న మునిసిపాలిటీలో రోజూ పారిశుధ్యం విషయంలో కార్మికులపై పనిభారం కూడా అధికంగానే ఉంటుంది. జనాభాకు తగ్గట్లుగా కొన్నాళ్లుగా కార్మికుల నియామకం కూడా జరగడం లేదు. చెత్త సేకరణకు ఎక్కువ మంది సిబ్బందిని కేటాయించాల్సి వస్తుందనే ఉద్దేశంతో.. చెత్త వసూళ్ల పేరిట ప్రైవేటు వ్యక్తులకు ఆ బాధ్యతలు అప్పగించారు. మిగతా కార్మికులు ప్రధాన రోడ్లు క్లీన్ చేయడం, డ్రైనేజీలను శుభ్రం చేయడం కోసం పని చేస్తున్నారు. అయితే ప్రధాన రోడ్లను ఊడ్చడం కూడా ఇప్పుడు కార్మికులకు భారంగా మారింది.ఈ నేపథ్యంలో అందరి దృష్టి స్వీపింగ్ మిషన్‌పై పడుతోంది. ఆ క్రమంలో 2020 ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ ద్వారా సర్క్యూలర్ 159ని విడుదల చేసి.. టీఎస్ ఆగ్రోస్ ద్వారా మేజర్ మునిసిపాలిటీల్లో స్వీపింగ్ మిషన్లు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో వనపర్తి మునిసిపాలిటీ అధికారులు కొటేషన్/ టెండర్ లేకుండా రూ.65 లక్షల వ్యయంతో టాటా కంపెనీ నుంచి సెప్టెంబర్ 17, 2020న స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేశారు.సాధారణంగా ఏ వస్తువు లేదా యంత్రం కొనుగోలు చేసేటప్పుడు మునిసిపాలిటీలో సంబంధిత డీలర్ల నుంచి కొటేషన్‌లు స్వీకరిస్తారు. ఏ డీలర్ తక్కువకు ఆ యంత్రం ఇస్తే వారి నుంచి కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతారు. లేదా మిషన్ కొనుగోలుకు సంబంధించి టెండర్లను ఆహ్వానించిన తర్వాత తక్కువ కోట్ చేసిన వారికి అప్పగిస్తారు. కానీ ప్రభుత్వమే సర్క్యులర్ జారీ చేయడంతో కొటేషన్/టెండర్ లేకుండానే అధికారులు మిషన్ కొనుగోలు చేశారు. ఇప్పటికి దాదాపు నాలుగేళ్లు పూర్తయ్యింది. కానీ పట్టుమని పది రోజులు కూడా ఈ మిషన్‌ను ఏకదాటిగా నడపలేదు. రోడ్ల విస్తరణ కూడా మెజారిటీ భాగం పూర్తయ్యింది. గతంలో రోడ్ల విస్తరణను సాకుగా చూపినప్పటికీ.. ఇప్పుడా పరిస్థితి లేదు. ఆ మిషన్‌కు నెలకు రూ.95 వేల నిర్వహణ ఖర్చులను కంపెనీకి చెల్లిస్తే.. కంపెనీ డ్రైవర్, హెల్పర్‌ను కేటాయించడంతోపాటు బ్రష్‌లను సమకూర్చి దాన్ని నిర్వహణ బాధ్యత తీసుకుంటుంది. గతేడాది వరకు ఆ మిషన్ నడిచేందుకు సుమారు రూ.ఆరు లక్షల ఖర్చయిందని అధికారులు చెబుతుండగా.. అంత మొత్తంలో ఖర్చు జరిగే అవకాశం లేదనే విమర్శలు ఉన్నాయి.

కాసుల కక్కుర్తే కారణమా?

స్వీపింగ్ మిషన్ కొనుగోలు చేసినప్పటి నుంచి ఆ విషయంలో అధికారులు, పాలకవర్గంపై విమర్శలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. కొనుగోలు చేసిన కొద్ది రోజులకే మిషన్ పార్ట్స్ కొన్ని దెబ్బతిన్నాయి. దీంతో పాత మిషన్ కొనుగోలు చేసి.. కొత్త మిషన్ కొనుగోలు చేసినట్లుగా అధికారులు, పాలకవర్గం నిధులు కాజేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి.

అలాగే మునిసిపాలిటీ తీర్మానం చేసే సమయాల్లోనూ మిషన్ ధర విషయంలో గందరగోళ పరిస్థితి ఉంది. ఒక మిషన్ కొనుగోలు చేసేందుకు రెండుసార్లు తీర్మానాలు చేశారు. ఒకసారి రూ.45 లక్షలకు తీర్మానం చేయగా.. మరోసారి రూ.20 లక్షలకు తీర్మానం చేశారు. అంటే మిషన్ ధర తెలుసుకోకుండానే తీర్మానాలు చేశారా? మొదటి తీర్మానం చేసేటప్పుడు మిషన్ ధర తెలియదా? లేదా నిధులు కాజేసేందుకు రెండు సార్లు తీర్మానం చేశారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. అలాగే కంపెనీకి రెండు విడతలుగా డబ్బులు చెల్లించారు. తీర్మానం రూ.65 లక్షలకు చేసి.. ఒకసారి రూ.40.95 లక్షలు, మరోసారి రూ.18.20 లక్షల చొప్పున రూ.59.15 లక్షలు చెల్లించారు. దీంతోపాటు గతేడాది వరకు నిర్వహణ ఖర్చులు రూ. ఆరు లక్షల వరకు అయినట్లు అధికారులు తెలుపుతున్నారు.కానీ అసలే నడవని మిషన్‌కు అంత మొత్తంలో నిర్వహణ ఖర్చు ఎలా అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటివరకు రెండుసార్లు దానికి రిపేర్లు కాగా.. గతేడాది దహనం మూడోసారి మరమ్మతుగా చెప్పవచ్చు. దహనం ఘటన కంటే ఆరు నెలల ముందే నిర్వహణ ఖర్చులు చెల్లించకపోవడంతో మూలన పడేసిన మిషన్‌కు ఎవరు నిప్పు పెట్టారనే విషయం ఇంకా తేలలేదు. బ్యాటరీ పూర్తిగా డౌన్ అయిన మిషన్‌లో షార్ట్‌సర్క్యూట్ అయ్యే అవకాశాలు లేవనే అభిప్రాయం కూడా అప్పట్లో వ్యక్తమైంది.ఎమ్మెల్యే మునిసిపాలిటీపై దృష్టి పెట్టి.. ప్రజల సొమ్ముతో కొనుగోలు చేసిన స్వీపింగ్ మిషన్‌ను వినియోగంలోకి తేవాలని పుర ప్రజలు అభిప్రాయపడ్డారు.

హైడ్రాలిక్ రిపేర్ వల్ల స్వీపింగ్ మిషన్ ఆగింది.
ఉమా మహేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షకుడు, వనపర్తి మున్సిపాలిటీ

వనపర్తి స్వీపింగ్ మిషన్ కు గతంలో నిప్పు అంటుకోవడం వల్ల రూ. 1లక్ష 16వేలు పెట్టి రిపేర్ చేయించడం జరిగింది. ఆ తర్వాత కొన్ని రోజులకు మళ్ళీ హైడ్రాలిక్ రిపేర్ వల్ల ఆగిపోయింది. మళ్ళీ మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకువస్తాం.

## మారని తీరు.. వనపర్తిలోనూ అవినీతి జోరు

**• సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎం ఇర్ఫాన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**• అవకతవకలపై ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్**

వనపర్తి ప్రతినిధి, నవంబర్ 06(ప్రజా జ్యోతి)

:వనపర్తి సివిల్ సప్లైలో అవినీతి జోరు కొనసాగుతుంది.సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎం. ఇర్ఫాన్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిపై కఠిన చర్యలు చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.బుదవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇర్ఫాన్ గారు పనిచేసిన ప్రతి చోట అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని, ఆయన అవకతవకలపై ఇప్పటికే రెండు సార్లు సస్పెండ్ అయ్యారని,అయినా తీరు మార్చుకోకుండా వనపర్తిలోనూ అవినీతి జోరు కొనసాగిస్తున్నారన్నారు.ఆయను ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసినా ఉత్తర్వులు బేఖాతరు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వర్తిస్తున్నారన్నారు.కొత్త అధికారిని రానివ్వకుండా



అవినీతి సొమ్ముతో ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని ఆటలు ఆడుతున్నాడని మండిపడ్డారు.డీఎంగా చేసిన వ్యక్తికే అనుభవం లేదని వంకలు పెడుతూ పొంకనాలు కొడుతున్నారని, పనిచేసిన ప్రతీ చోటా.. అయితే సస్పెన్షన్ లేకపోతే నోటీసులు అందుకున్న చరిత్ర ఇర్ఫాన్ కు ఉందని, ఇక్కడ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యి..బదిలీ అయినా వెళ్లకుండా నాటకాలు ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.డబ్బుల కోసం మిల్లర్లను కూడా ఒత్తిడికి గురి చేస్తున్నట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయని, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ కు ఈ తతంగం తెలియడం లేదా అని ప్రశ్నించారు.అదిలాబాద్ జిల్లాలో గోదాం ఇంచార్జిగా ఉండి అవకతవకలు చేస్తే మొదటిసారి సస్పెండ్ చేశారని, వరంగల్ రూరల్ జిల్లాలో మళ్ళీ అవినీతికి పాల్పడితే రెండవసారి సస్పెండ్ చేశారన్నారు.కామారెడ్డిలో రైస్ మిల్ పెట్టి దాదాపు 40 ఎసికెల (4కోట్ల రూపాయల) ధాన్యం బంకర్ కింద దాచిపెడితే విచారణ జరిపిన అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారని,ఈ విషయంలో క్రిమినల్ కేసు కూడా నమోదు చేసినట్లు సమాచారం ఉందన్నారు.అక్కడి నుండి వికారాబాద్ జిల్లాకు బదిలీ చేస్తే లాంగ్ లివ్ పెట్టి అక్కడ రిలీవ్ కాకుండానే నిబంధనలకు విరుద్ధంగా వనపర్తిలో జాయిన్ అవ్వడమే కాకుండా విధులు నిర్వర్తిస్తూ జీతం తీసుకుంటున్నాడని దీనిపై కూడా విచారణ జరుగుతుందన్నారు.గతంలో ముదిరెడ్డిపల్లి ఐజి గోదాముల్లో 28 ఎసికెల బిఆర్ఎల్ స్టాక్ మరియు జడ్చర్ల %×+% గోదాముల్లో 27 ఎసికెల బిఆర్ఎల్ స్టాక్ బియ్యాన్ని హెడ్ ఆఫీస్ నుంచి అధికారులు వచ్చి రిజెక్ట్ చేసి వాటిని రీప్లేస్ చేయాలని చెప్పారన్నారు.ఇయన వచ్చాక ఆ బియ్యాన్ని రీప్లేస్ చేయకుండా మిలర్లతో డబ్బులు తీసుకుని వేరే జిల్లాకు పంపించడం జరిగిందన్నారు.వనపర్తి జిల్లాలో గోదాములు ఖాళీగా ఉన్నప్పటికి స్వప్రయోజనాల కోసం షాద్ నగర్ లో గోదాములు లీజుకు తీసుకుని అవినీతికి పాల్పడటం జరిగిందన్నారు.ఆయన వనపర్తికి వచ్చిందే దొడ్డి దారిన అని,పనిచేస్తుందే అక్రమంగా అయినా ఇక్కడి నుండి ఆయనను రిలీవ్ చేయకుండా కొనసాగించడం సమంజసం కాదన్నారు.అవినీతి అధికారి ఇర్ఫాన్ గారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే అతనిపై సివిల్ సప్లయ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫిర్యాధు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు రాఘవేందర్ గౌడ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు, నాగరాజు గౌడ్, రామన్ గౌడ్, రమేష్ ,సత్యన్న, అల్వాల కృష్ణయ్య, మధుసూదన్, రాజు, అశోక్, సత్తూర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనుల్లో మాజీ ఎమ్మెల్యే

ధర్పల్లి, 6 నవంబర్(ప్రజాజ్యోతి):
నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తన వ్యవసాయ క్షేత్రంలో పొలం పనుల్లో నిమగ్నమై ఉన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో అలాగే మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో బారాస పార్టీ తరఫున పోటీ చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ ఓటమి చెందిన విషయం తెలిసిందే వయసు రిత్యా రాజకీయాల నుండి తప్పుకుంటానని ఆయన గతంలో నే ప్రకటించారు ప్రస్తుతం ఆయన



టిఆర్ఎస్ లోనే కొనసాగుతూ తన తనయుడైన బాజిరెడ్డి జగన్ కు అవకాశం కల్పించాలని పార్టీ అధిష్టానానికి తెలిపినట్లు తెలుస్తుంది.

## కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ధర్పల్లి (ప్రజాజ్యోతి )6 నవంబర్
ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వేను వద్ద కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా సకాలంలో



కొనుగోలు కేంద్రాలు నిర్వహించటం లేని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు స్పందించిన కలెక్టర్ తక్షణమే రైతులకు అన్ని వసతులు కల్పించి కొనుగోలు కేంద్రాలను చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మాలతి స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాటాపూర్ లో సమగ్ర కుటుంబ సర్వే

బోధన్ ప్రతినిధి, నవంబర్ 06(ప్రజాజ్యోతి ):
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో బుధవారం రోజున సమగ్ర



కుటుంబ సర్వే నిర్వహించి ఈ సర్వే లో భాగంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఈ సర్వే లో అధికారులకు ప్రతి ఒక్కరు ఖచ్చితమైన వివరాలు తెలియజేయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, యంఆర్వో శ్రావణ్ కుమార్, ఆర్ఐ రవి కుమార్, స్థానిక పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ,యంపివో తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న ట్రస్మా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:
నిజామాబాద్ జిల్లా ఈనెల 8వ తేదీన వంశీ ఇంటర్నేషనల్ లో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సమావేశంలో ప్రవేట్




పాఠశాలలు యజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాష్ట్ర బాధ్యుల సందేశాలు జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు ఇట్టి సమావేశానికి రాష్ట్ర ట్రస్మ గౌరవ అధ్యక్షులు కందల పాపి రెడ్డి రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ అతిథులుగా హాజరుకానున్నారు ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని పాఠశాల యజమాన్యులు మిత్రులు శ్రేయోభిలాషులు కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరినారు. సత్యనారాయణ రెడ్డి రాఘవేంద్ర. శ్రీనివాస్ రెడ్డి. ప్రవీణ్ . బి బి సి . ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తూకంలో తరుగు తీయొద్దు : సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 06(ప్రజాజ్యోతి):
కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరుగు తీయొద్దని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మండలంలోని బుడిమి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. మాయిశ్చర్ యంత్రాన్ని పరిశీలించారు. తరుగు తీస్తే చర్యలు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్ తదితరులున్నారు పాల్గొన్నారు.



## సీతాయిపేట్ లో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:
దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. రైతుల



నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని సేకరించారు, ట్రక్ షీట్స్ వచ్చాయా, బిల్ టాగ్ అయ్యిందా, కొత్త గన్నీ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్ తో పాటు లోకల్ యాప్ లోనూ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం జిల్లా వ్యాప్తంగా 629 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసారి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణకై వేర్వేరుగా కేంద్రాలను అందుబాటులో ఉంచామని వివరించారు.



కనీస మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్నదని, ఈ మేరకు ఓపీఎంఎస్ తో పాటు ఆన్లైన్ లో లోకల్ యాప్ లో వివరాలు నమోదు చేయిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. అన్ని కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరుగుతోందని తెలిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## 2024 సం. నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డులకు నామినేషన్ల ఆహ్వానం

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:
నిజామాబాద్, నవంబర్ 06 : ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటు హక్కు వినియోగించుకోవడం పై 2024 సంవత్సరంలో ఓటర్లకు అవగాహన పెంపొందించి చైతన్య పరచడానికి కృషి చేసిన ఉత్తమ ప్రచారానికి సంబంధించి, భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రకటించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. మీడియా హౌస్ ల నుండి 2024 సం.నకు ఉత్తమ ఓటరు అవగాహన ప్రచార అవార్డుకు నామినేషన్స్ ను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు నాలుగు విభాగాల్లో ఉన్నాయని, ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్ సోషల్ మీడియాకు ఒక్కొక్కటి చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.హౌఓటరు హక్కులపై అవగాహన పెంపొందించడం, ఎలక్షన్ టెక్నాలజీ అంశాలను ప్రచారం చేయడం వంటి అంశాల్లో ప్రాముఖ్యతను చూపిన మీడియా సంస్థలను గుర్తించడం ఈ అవార్డుల ప్రధాన లక్ష్యమని అన్నారు.హౌఈ అవార్డులను జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, 2025 జనవరి 25వ తేదీన అందజేయడం జరుగుతుందని తెలిపారు. హౌప్రచార నాణ్యత, ఖచ్చితత్వం, ప్రజా పరిజ్ఞానం, ఓటర్లకు సరైన సమాచారాన్ని అందించడం, ప్రత్యేక కథనాలు, చర్చలు వంటి హౌఅంశాల ఆధారంగా ఈ అవార్డులను నిర్ణయిస్తారని, ప్రతి విభాగంలో పాల్గొనే సంస్థలు తమ ప్రచారం యొక్క సారాంశం, ప్రచురణ లేదా ప్రసారం యొక్క వార్త ఇతర సంబంధిత ప్రచార కార్యకలాపాలతో సహా నిజ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.హౌ డిసెంబర్ 10వ తేదీ (10.12.2024)హౌలోగా తమహౌఫార్సును రాజేష్ కుమార్ సింగ్, అండర్ సెక్రటరీ (కమ్యూనికేషన్), ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, నిర్వచన్ సదన్, అశోక రోడ్, న్యూ ఢిల్లీ...110001 చిరునామాకు పంపాలని సూచించారు. ఈ-మెయిల్ ద్వారా పంపవచ్చని, హిందీ లేదా ఇంగ్లీష్ కాకుండా ఇతర భాషలలో ఉన్నట్లైతేహౌఆంగ్ల అనువాదాన్ని కూడా జతపరచాలని కలెక్టర్ తెలిపారు.హౌ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (%జుజ×%) ప్రకటించిన 2024 ఉత్తమ ఓటరు హౌఅవగాహన ప్రచార అవార్డుకు గాను హౌక్రింది చూపిన నిబంధనలు, షరతులు వర్తిస్తాయని అన్నారు. ప్రింట్ మీడియా, టెలివిజన్, రేడియో, ఆన్లైన్/సోషల్ మీడియా విభాగాల్లో హౌఅవార్డులు అందిస్తారని, ప్రతి విభాగంలో ఉన్నత ప్రమాణాలు, ప్రసార సమయం, సామర్థ్యం, ప్రజలపై చూపిన ప్రభావం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటారని తెలిపారు.హౌప్రింట్ మీడియా ప్రచురించిన వ్యాసాల సంఖ్య, ఆర్టికల్స్ ప్రచురించిన ప్రింట్ ఏరియా స్క్వేర్ సెంటీమీటర్లు, మరియు పాఠకులలో అవగాహన కల్పించేందుకు చేసిన కార్యక్రమాల సమాచారాన్ని పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఫుల్ సైజ్ ఫోటో కాపీ/ న్యూస్ పేపర్ ప్రింట్ కాపీ/ఆర్టికల్స్ సమర్పించాలని తెలిపారు. టెలివిజన్, రేడియో ఎంట్రీలకు ప్రసారమైన కార్యక్రమం యొక్క వ్యవధి, ఫ్రీక్వెన్సీ, మొత్తం ప్రసార సమయం వివరాలను %జణ, ఙఎణ%, లేదా పెన్ డ్రైవ్ ద్వారా సమర్పించాలని తెలిపారు.హౌఆన్లైన్/సోషల్ మీడియా పోస్టులు, బ్లాగ్లు, ట్వీట్లు, లేదా ఇతర సోషల్ మీడియా ప్రచారాల సమీక్షను, మరియు వాటి ప్రభావం వివరాలతో పిడిఎఫ్ సాఫ్ట్ కాపీ/వెబ్ అడ్రస్ లింక్/ఆన్లైన్ యాక్టివిటీ వివరాలు సమర్పించాలని సూచించారు.హౌ2024 సంవత్సరం లోనే ప్రసారం, ప్రచురణ లేదా ఆన్లైన్లో పోస్టు చేయబడాలని, ఇతర భాషలలో సమర్పించినట్లైతే ఆంగ్ల అనువాదం తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఎంట్రీ కి సంస్థ పేరు, చిరునామా, టెలిఫోన్, ఫ్యాక్స్ నంబర్లు, ఈ-మెయిల్, తదితర పూర్తి వివరాలతో 10 డిసెంబర్ 2024 లోగా పంపాలని పేర్కొన్నారు.హౌప్రతి ఎంట్రీని ప్రచారం నాణ్యత, సరికొత్త ప్రచార పద్ధతులు,హౌప్రజలపై సాధించిన ప్రభావం వంటి అంశాల ఆధారంగా ఆమోదిస్తారని కలెక్టర్ తెలిపారు.

## ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

ప్రజాజ్యోతి, నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 06:
ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల





సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను చూసి, వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా మొత్తం 3245 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ, జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## రోడ్డుకు అడ్డంగా దిగబడిన ధాన్యం లారీ

బాన్సువాడ ప్రతినిధి నవంబర్ 06( ప్రజాజ్యోతి ):
బీర్కూర్ శివారులో ధాన్యం లోడ్ తో వెళ్తున్న లారీ రోడ్డు పక్కన



దిగబడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఓ పక్క రోడ్డుపై రైతులు ధాన్యం అరబోయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతుండగా లారీ దిగబడడంతో గంట పాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో పదుల సంఖ్యలో లారీలు ఈ రహదారి వెంబడి రాకపోకలు సాగిస్తున్నాయి.

## నూతన రేషన్ షాప్ ప్రారంభించిన తహసిల్దార్ రహీముద్దీన్

తాడ్వాయి, నవంబర్ 6( ప్రజాజ్యోతి):
నందివాడ గ్రామంలో నూతన రేషన్ షాప్ రిబ్బన్ కట్ చేసిన



తాడ్వాయి తహసిల్దార్ రహీముద్దీన్ . నూతనంగా వెలువడిన నందివాడ గ్రామానికి చెందిన రామస్వామికి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడువాయి తహసిల్దార్ రహీముద్దీన్, గిర్దవర్ హరిక , సమన్వయ కమిటీ అధ్యక్షుడు స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మారంగల్ శంకర్, తాడ్వాయి మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బక్క గణేష్, ముక్కు రాజు ,గుజ్జుల భాస్కర్ ,నారా గౌడ్, గొల్ల రవి ,చిరంజీవి ,గ్రామస్తులు పాల్గొన్నారు.



## భీమేశ్వర ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతములు

తాడ్వాయి నవంబర్ 6(ప్రజా జ్యోతి)
తాడ్వాయి మండలం సంతాయిపేట భీమేశ్వర ఆలయంలో కార్తీక మాసంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవములు ఆదివారం జరుపబడునని ఆలయ సేవా కమిటీ



సభ్యులు తెలిపారు. భీమేశ్వర ఆలయంలో ఆదివారం 108 శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకునే దంపతులు ఒక వెయ్యి 116 రూపాయలు ఆలయ అభివృద్ధి కమిటీకి రుసుము ఇస్తే పూజకు కావలసిన సామాగ్రి, వ్రతం కు సంబంధించిన సామాగ్రి ఇస్తూ వేద పండితుల ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతం జరుపుతున్నామని అలాగే సత్యనారాయణ వ్రతం చేసే భక్తులకు, దర్శనంకు వచ్చే భక్తులకు ఆదివారం రోజు వ్రతం అనంతరం మధ్యాహ్నం కార్తీక వనభోజనాలు , సాయంత్రం కార్తీకమాస దీపాలంకరణ కార్యక్రమాలు ఉంటాయని, ప్రత్యేక పూజలు అభిషేకాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ పరమశివుని ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## వివిధ కారణాల చేత వదిలివేయబడిన వాహనాల యజమానులు పోలీస్ స్టేషన్లో సంప్రదించండి

### కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి బ్యూరో, నవంబర్ 6 (ప్రజాజ్యోతి):
గత కొన్ని రోజుల నుండి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కారణాల చేత వదిలివేయబడిన మోటారు సైకిల్ లను పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఉంచి, యజమానుల గురించి విచారించగా సంబంధిత వ్యక్తులు రానందున, వాహనాలను వదిలివేయబడిన, యజమానులు లేని వాహనాల కింద గుర్తించి, వీటిపై తగు చర్య గురించి కేసు చేయడమైనది. ఈ కింద తెలిపిన అందరికీ నమస్కారం.. గత కొన్ని రోజుల నుండి కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కారణాల చేత వదిలివేయబడిన మోటారు సైకిల్ లను పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఉంచి, అట్టివాటి యజమానుల గురించి విచారించగా సంబంధిత వ్యక్తులు రానందున, ఇట్టి వాహనాలను వదిలివేయబడిన మరియు యజమానులు లేని వాహనాల కింద గుర్తించి, వీటిపై తగు చర్య గురించి కేసు చేయబడింది..



ఈ కింద తెలిపిన (79) వాహనాల యజమానులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ కామారెడ్డి టౌన్ నందు తెలుపాలని కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు. కింద ఉన్న బైక్ నెంబర్లతో ఉన్న పూర్తి సమాచారాన్ని ధ్రువీకరణ పత్రాలు కామారెడ్డి పోలీస్ స్టేషన్లో సబ్మిట్ చేసి వారి వారి వాహనాలను గుర్తుంచుకోవాలని సూచించారు.

**TS 02 EH 2422, AP 07 BJ 9646, TS 16 ZTR 4547, AP 25 C 7803, AP 26 CD 4314, AP 25 AB 5736, AP10 AH 7819, AP25 8 0453, AP 15 AC 6793, AP 37 AW 1132, TS 02 TR 1031, TS 16 NTR 8801, AP 29 J 7281, AP 02 AM 1577, AP 29 P 5705, AP 09 BT 3474, AP 25 K 9256, AP 09 BW 9385, TS 12 K 0814, AP 25 AH 2267, AP 25 TTR 4768, TS 35 TR 6669, TS 16 AG TR 6328, TS 10 VK 5769, AP 25 H 2373, AP 22 AG 1729, TS 11 EJ 9740, AP 29 AL 9168, AP 25 C 5204, MH 26 X 2686, AP 29 1767, AP 20 AT 2252, AP 01 AG 0175, AP 29 AF 7654, AP 09 AY 3853, TS 16 ED 3475, AP 28 BS 9070, AP 29 Q 4034, AP 10AJ 8687, TS 11 TTR 5812, AP 113 K 3955, AP 23 N 5793, AP 28 BA 6753, AP 25 AF 4454, AP 23 G 1733,AP 09 BJ 5332, AP 12 D 6306, AP 25 R 0281, AP 09 BA 1292, AP 09 AB 6289, AP 29 E 1857, AP 25J 7369, AP 28 BE 7544, AP 09 AS3575, AP 15 AZ 1965, AP 28 BU 0688, AP 25 AD 1009, AP 09 BE 2495, AP 25 AD 5510, AP 25 K 4161, AP 29 Q 6997, AP 23 AE 9540, AP 27 AM 7631, AP 25 K 3968, AP 23 J 4148, AP 25 C 8693, AP 09 AD 1271, AP 11 L 5895, TS 17 B 8715, AP 25 N 3741, AP 29 AF 5718, AP 15 AP 3571..,**

**TS 02 EH 2422, AP 07 BJ 9646, TS 16 ZTR 4547, AP 25 C 7803, AP 26 CD 4314, AP 25 AB 5736, AP10 AH 7819, AP25 8 0453, AP 15 AC 6793, AP 37 AW 1132, TS 02 TR 1031, TS 16 NTR 8801, AP 29 J 7281, AP 02 AM 1577, AP 29 P 5705, AP 09 BT 3474, AP 25 K 9256, AP 09 BW 9385, TS 12 K 0814, AP 25 AH 2267, AP 25 TTR 4768, TS 35 TR 6669, TS 16 AG TR 6328, TS 10 VK 5769, AP 25 H 2373, AP 22 AG 1729, TS 11 EJ 9740, AP 29 AL 9168, AP 25 C 5204, MH 26 X 2686, AP 29 1767, AP 20 AT 2252, AP 01 AG 0175, AP 29 AF 7654, AP 09 AY 3853, TS 16 ED 3475, AP 28 BS 9070, AP 29 Q 4034, AP 10AJ 8687, TS 11 TTR 5812, AP 113 K 3955, AP 23 N 5793, AP 28 BA 6753, AP 25 AF 4454, AP 23 G 1733,AP 09 BJ 5332, AP 12 D 6306, AP 25 R 0281, AP 09 BA 1292, AP 09 AB 6289, AP 29 E 1857, AP 25J 7369, AP 28 BE 7544, AP 09 AS3575, AP 15 AZ 1965, AP 28 BU 0688, AP 25 AD 1009, AP 09 BE 2495, AP 25 AD 5510, AP 25 K 4161, AP 29 Q 6997, AP 23 AE 9540, AP 27 AM 7631, AP 25 K 3968, AP 23 J 4148, AP 25 C 8693, AP 09 AD 1271, AP 11 L 5895, TS 17 B 8715, AP 25 N 3741, AP 29 AF 5718, AP 15 AP 3571..**

%పైన ఉన్న వాహన నంబర్ లో ఉన్న యజమానులు పూర్తి సంబంధిత వాహన సమాచారంతో తో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని,వాహనదారులకు చంద్రశేఖర్ రెడ్డి దళిత వాహనదారులకు సూచించారు.

# వరి కోసే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జగదేవపూర్:నవంబర్06(ప్రజాజ్యోతి) మండలంలో కొన్ని గ్రామాలలో రైతులు వరి కోతలు చేపడుతున్నారు. ఈ తరుణంలో వరి కోతల సమయంలో రైతుల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు, అనంతసాగర్ లో వరి పంటను పరిశీలించి తెలియజేశారు.

వరి పంట కోతకి వారం లేదా 10 రోజుల ముందు నుంచే నీటి తడిని ఆపివేయాలి. కంకి లో 90 శాతం గింజలు పక్వానికి వచ్చాకే వరి కోతకు వచ్చినట్లు నిర్ధారించుకొని పంట కోత చేపట్టాలి. గడ్డి పొడి పొడిగా, గింజలు బంగారు రంగులోకి, ఎర్ర గొలుసుగా మారి కంకులు కిందికి వంగినప్పుడు కోతలు చేపట్టాలి. పంట పక్వానికి రాకముందే కోస్తే, కంకిలోని అన్ని గింజలు పూర్తిగా నిండక తాలు ఎక్కువ వచ్చి దిగుబడి తగ్గే అవకాశం ఉంది. అలాగే మరీ ఆలస్యంగా పంట కోస్తే చేను పడిపోయి గింజ ఎక్కువగా రాలి దిగుబడి తగ్గే అవకాశం ఉంది. పంట కోత సమయంలో గింజలో 22 - 27



శాతం తేమ ఉంటుంది. నూర్పిడి చేశాక తేమశాతం తగ్గించేందుకు 3 నుంచి 4 రోజుల వరకు ఎండలో ఆరబెట్టాలి. నూర్పిడి చేసిన తర్వాత ఒక్కసారైనా తూర్పారు పట్టుకోవాలి. దీనివల్ల ఏవైనా పంట అవశేషాలు, తాలు గింజలు కలుపు గింజలు, కీటకాలు వ్యర్థాలు ఉంటే తొలగి స్వచ్ఛమైన విత్తనం వస్తుంది. నూర్పిడి చేసే సమయంలో ధాన్యపు పంటలలో గడ్డి జాతి గింజలు లేకుండా చూసుకోవాలి. కోత, నూర్పిడి సమయంలో ధాన్యంలో తేమశాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి నూర్పిడి అయిన వెంటనే ధాన్యాన్ని టార్పాలిన్ లేదా ప్లాస్టిక్ పట్టల పై పల్చగా ఆరబెడితే గింజ రంగు మారకుండా నల్లగా కాకుండా మంచి నాణ్యత కలిగి ఉంటుందని తెలిపారు. మార్కెట్లో కనీస మద్దతు ధర రావాలంటే కొన్ని జాగ్రత్తలు అధికారులు సూచించిన ప్రమాణాలు పాటించాలని దీనిలో భాగంగా దెబ్బతిన్న, మొలకెత్తిన, పుచ్చు పట్టిన గింజలు 4 శాతం మించకుండా చూసుకోవాలని తెలిపారు.

# సంగం (కే) గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా పీ.జనార్దన్ రెడ్డి నియామకం

జహీరాబాద్, నవంబర్ 06
( ప్రజా జ్యోతి న్యూస్)

ఝరాసంగం మండల పరిధిలోని తుమ్మన్ పల్లి గ్రామ పంచాయితీ మధిర గ్రామం అయిన సంగం (కే) గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా పట్లోల జనార్దన్ రెడ్డి నియామకం అయి నట్టు జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు బుధవారం ఝరాసంగం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటి ఇంటి కూల గణన సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత జరాసంగంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఎంఎల్ఏ ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ ఎం శివకుమార్ తో కలిసి ఆయన మాట్లాడుతూ సంగం (కే) గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా పట్లోల జనార్దన్ రెడ్డి నీ నియమిస్తున్నట్లు ప్రకటించారు. తన స్వ గ్రామం ఝరాసంగం అని తన గ్రామానికి ఒక కిలోమీటరు దూరంలో ఉన్న సంగం (కే) గ్రామస్తులు అందరితో కూడా తనకు పరిచయాలు ఉన్నాయి అని అన్నారు. సంగం (కె) గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్య కర్తలకు ఏ అవసరం వచ్చినా కూడా 24 గం లు తన ద్వారాలు తెరిచే ఉంటాయని, కార్య కర్తలకు కంటి రెప్పల కపాడుకుంటా మని అన్నారు. మీకు ఏ విధమైన అవసరం ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, గాని లేదా మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్ పాటిల్, కు గాని జహీరాబాద్ ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో నేరుగా తనకు కానీ కుడి మీ



సమస్యలను చెప్పుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మా కార్యకర్తల జోలికి వస్తె సహించేది లేదని అన్నారు. సంగం కే గ్రామంలో ఇప్పటి వరకు బిఆర్ ఎస్ పార్టీలో పని చేసిన కొందరు నాయకులు తమ పార్టీ ద్వారా లబ్ధిపొంది వివిధ సబ్సిడీ లను వారె పొంది. ఉన్న పార్టీలో కూడా సక్కగా పనిచేయక కార్య కర్తలకు నష్టం చేసి వేరే పార్టీల నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉన్న విషయం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులకు తెలుసన్నారు.. అలాంటి వారు ఎక్కడ ఉన్నా కూడా విలువలతో పనిచేయరని అన్నారు. అందువల్ల పార్టీ కష్టకాలంలో ఉన్నపుడు ఎవరూ అయితే పని చేస్తారో వారికే పదవులు వస్తాయని, ఇదివరకు జరిగిన పొరపాట్లు జరగవు అని. కష్ట పడ్డ ప్రతి కార్యకర్తలకు కూడా వచ్చే రోజుల్లో అవకాశాలు ఉంటాయి అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇట్టి విషయం గుర్తించి పదే పదే వచ్చే రోజుల్లో కార్యకర్తల సేవలు గుర్తిస్తమని పేర్కొంటున్నారు. వచ్చే రోజుల్లో మల్లి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 11 నెలల్లో ప్రజలు చుక్కలు చూస్తున్నారు. అతిభారీ వర్షాల వల్ల పంటలు పత్తి, పెసరి మునుము, సోయా పంటలు బాగా దెబ్బ తిన్నాయని అన్నారు. పంట నష్టపరిహారం ఇవ్వక పోగా పండిన పంట ప్రభుత్వం కొనుగులు కేంద్రము ఏర్పాటు చేసి కొనక పోవడంతో పండిన పంటకు మార్కెట్లో తడిసిన ధాన్యం అని అడ్డగోలుగా కొనుగోలు చేశారు. మద్దతు ధర ప్రకటించి ఐదు వందల బోనస్ ఇస్తాం అని మేనిపోస్టోలో పెర్కొని అన్ని మరిచి పోయారు. అని రైతులకు రైతు బంధు లేదు. రుణమాఫీ లేదు. అని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం లేదు, మహిళలకు 2500 లేవు, ఐదు వందల సిలిండర్ అందరికీ అమలు కావడంలేదు.. అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలు పరిస్థితి ఘోరంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ ఛైర్మెన్ ఎం శివ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ఎం వెంకటేశం, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్ పాటిల్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, సోహల్, మండల పార్టీ నాయకులు పెద్ద గొల్ల నారాయణ, సంగం కే గ్రామస్తులు గొల్ల విష్ణు, గోపాల్, పాండు, గొల్ల శివన్న, విఠల్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకై వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలి

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా... టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామంలో



సమగ్ర కుటుంబ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికి సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్ల ను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు .మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ , జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని అన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా..

ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ తాసిల్దార్ తులసి రామ్, మండల అభివృద్ధి అధికారి విఠల్, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వే ప్రారంభించిన ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్

జహీరాబాద్, నవంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరసంఘం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ఏర్పాటు చేసిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన శాసన సభ్యుల కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్ సంధర్భంగా ఎమ్మెల్యే, ఛైర్మన్ స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ, ఎమ్మార్వో లను సర్వే నిర్వహించేందుకు ఏ విధమైన చర్యలను చేపడ్తున్నరో అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఉపాధ్యాయులను సహకారంతో కుటుంబ సభ్యుల వివరాలను యజమాని ద్వారా ఇచ్చిన సమాచారంతో సమగ్ర సర్వే నిర్వహించాలని అన్నారు. సమగ్ర సర్వే చేసిన అనంతరం ఆన్లైన్ లో నమోదు చేసే ముందు వివిధ ఆన్లైన్లో సెంటర్లకి ఇచ్చి తప్పులతడకగా చేయకుండా చూసుకో వాలని మండల ప్రత్యేక అధికారి, అధికారు లకు సూచించారు. గతంలో ప్రజా పరి పాలనలో ఇలాంటి సమస్యలే తలెత్త యన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను గోప్యంగా ఉండాలని చూసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజి కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్,మండల మాజి సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీ లు, గ్రామాల వార్డ్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా ఝరాసంగం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన

## శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్

జహీరాబాద్, నవంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్ )
ఝరసంఘం గ్రామంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని అకస్మాత్తుగా సందర్శించిన శాసన సభ్యులు కోనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ ఛైర్మన్ శివ కుమార్ ఆసుపత్రిలో గల రిజిస్టర్ ని తనిఖీ చేసి





సిబ్బంది అటెండ్స్ తనిఖీ చేశారు. డాక్టర్ ని పిలిచి ఆసుపత్రిలో రోగుల సంఖ్య వలకి చేస్తున్న ట్రీట్మెంట్స్ మరియు మెడిసిన్ సప్లై గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి అసవ్యకార్యన్ని కలిగించ కుండా, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. సిబ్బంది విధుల్లో క్రమం తప్ప కుండ ఉండాలని ఆదేశించారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీశ్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

జహీరాబాద్, నవంబర్ 06( ప్రజా జ్యోతి న్యూస్)
ఝరాసంగం మండల చిలేపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల చిలేపల్లీ విద్యార్థులకు ఇదే పాఠశాలలో పనిచేసి బదిలీ పై వేరే పాఠశాలకు వెళ్లిన వై.అమృత్ 30 మంది విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వై.అమృత్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య అందుతుందని, అందువల్ల ప్రభుత్వ బడిలోనే చదువుకోవాలని అన్నారు. తాను గతంలో కుడా విద్యార్థులకు నోట్స్ బుక్స్ మరియు ఇతర సామగ్రి ఇచ్చినట్లు తెలిపారు. అందరూ సామాజిక బాధ్యతగా ఎంతో కొంత విద్యార్థులకు ఇస్తే వారికి కొంతైనా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాటశాల చైర్మన్ మనెమ్మ ప్రధానోపాధ్యాయులు సుమలత, రవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుంది

కొల్చారం (ప్రజాజ్యోతి ) రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి సూచించారు. బుధవారం నాడు మండల కేంద్రం కొల్చారం తో పాటు వరిగుంతం వివిధ గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శ కాల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తరలింపుకు తగు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడకుండా పండించిన ప్రతి గింజను చివరి వరకు కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ఆయన వెంట సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ప్రణతి,తహసిల్దార్ మమ్మద్ గఫార్మియా, ఆర్ ఐ ప్రభాకర్, సి ఈ ఓ రాములు, కృష్ణ, సిబ్బంది నర్సిములు తదితరులు ఉన్నారు.



# కుల గణ సర్వేలో పేరు చివర ముదిరాజ్ గా నమోదు చేసుకోవాలి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :
ముదిరాజుల ఐక్యత తెలపడానికి ముదిరాజ్ ముద్దుబిడ్డలు తమ పేరు చివరన ముదిరాజ్ అనే గర్వంగా చెప్పుకోవాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి నర్సింలు అన్నారు. బుదవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కుల




గణన సర్వే లో ముదిరాజ్ లలో వివిధ వర్గాలు ఉన్న కూడా ముదిరాజ్ అని నమోదు చేపించుకోవాలని , ఇప్పుడే ముదిరాజుల సంఖ్య తెలుస్తోందని అన్నారు. అలాగే ప్రతి ఒక్క ముదిరాజ్ లు ఎక్కడికి వెళ్లిన ముదిరాజ్ అని గర్వంగా చెప్పుకోవాలని, ముదిరాజ్ లలో ఉండే మూతిరాజు, తెనుగా అనే పేర్ల తో గతంలో పిలిచేవారన్నారు. అలా కాకుండా ప్రతి ఒక్కరూ తమ పేరు చివర ముదిరాజ్ అని సర్వే లో నమోదు చేసుకున్నట్లు ఐతే ముదిరాజ్ ల సంఖ్య కూడా అధికంగా ఉంటుందన్నారు. జరుగబోయే సమగ్ర సర్వే లో ముదిరాజ్ లు సహకరించి తమ పేర్ల చివర ముదిరాజ్ గా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి శ్రీశైలం ముదిరాజ్ , నంగునూరు సిద్దిపేట అర్బన్ సిద్దిపేట రూరల్ మండలాల అధ్యక్షులు పిల్లి నారాయణ సిద్ధిరాములు నర్సింలు ,బైరి సాయిచరణ్ ముదిరాజ్ , దుర్గం రాజు , వెంకటేష్ ,నీలం రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ నిర్వహణలో పదవి విరమణ సహజం

## ఏకలవ్య సంఘం అధ్యక్షులు కెమ్మసారం రాజేష్ ఖన్నా

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :
ఉద్యోగ నిర్వహణలో ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఏకలవ్య ఎరుకల (వెల్ఫేర్) సంఘం, సిద్దిపేట అధ్యక్షులు కెమ్మసారం రాజేష్ ఖన్నా అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఏకలవ్య సంక్షేమ భవనంలో గౌరవ అధ్యక్షులు కెమ్మసారం పోచయ్య, మురళి, ఎల్లయ్య, దుర్గయ్య లతో కలిసి ఇటీవల టిజిఎస్ ఆర్టిసి డ్రైవర్ గా పదవి విరమణ పొందిన కెమ్మసారం ఎల్లయ్య రాజమణి దంపతులను పూలదండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థకు సుదీర్ఘకాలంగా ఉత్తమ సేవలందించినా వ్యక్తి ఎల్లయ్య



అని అన్నారు. ఎల్లయ్య ఉద్యోగం సాధించినప్పుడు ఎన్నో ఒడిదుడుకులకు గురయ్యారాని, వాటన్నిటిని ఆయన ఎదుర్కొని కృషి, పట్టుదలతో, ఉద్యోగాన్ని అంకిత భావంతో, బాధ్యతగా 30 సంవత్సరాలు నిర్విరామంగా సంస్థకు సేవలందించి ఐదు సార్లు ఉత్తమ అవార్డులు అందుకొని అందరు మన్ననలు పొందినా వ్యక్తికి పదవి విరమణ సందర్భంగా ఆయనకు సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఎరుకల (వెల్ఫేర్) సంఘం ఉపాధ్యక్షులు నర్సింలు, ప్రధాన కార్యదర్శి కెమ్మసారం నాగరాజు, కోశాధికారి నర్సింలు, కార్యవర్గ సభ్యులు ముత్తయ్య, రాజు, నవీన్, ముఖ్య సలహాదారులు సంతోష్ కుమార్, సభ్యులు శ్రవణ్ కుమార్, కూరాకుల చంద్రం, పోచయ్య, పెంటయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

జగదేవపూర్:నవంబర్06(ప్రజాజ్యోతి)
పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకుని, ప్రతి రైతు పాడి దిగుబడితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని పశు వైద్యులు డాక్టర్ శ్వేత, వినయ్ సూచించారు. మండల పరిధి తీగుల్ గ్రామంలో బుధవారం పశు వైద్య, పశుసంవర్ధక శాఖ మరియు పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాడి పశువుల్లో వచ్చే గర్భాశయ, దూడల మరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పాడి దిగుబడికి పశువు ఆరోగ్యమే మూలమన్న విషయాన్ని ప్రతి రైతు గుర్తించాలన్నారు. పశువులకు కాలానుగుణంగా సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి టీకాలను వేయించాలని రైతులను కోరారు. 14 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు, 28 పశువులకు సాధారణ చికిత్సలు, 6 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స నిర్వహించి మందులను అందించారు. 14 దూడలకు నట్టల నివారణ మందులను తాగించినట్లు తెలిపారు. అలాగే 58 నల్ల, 147 తెల్ల పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో విఏ శ్రీనివాస్, గోపాలమిత్ర సూపర్ వైజర్ భాస్కర్ గౌడ్, ఓ ఎస్ హరిప్రసాద్, గోపాలమిత్రాలు యాదగిరి, సర్వర్ ఖాన్, గౌరీ, కనక స్వామి గ్రామ రైతులు పాల్గొన్నారు.



# రాజీవ్ రహదారిపై జింక మృతి

చిన్నకోడూర్, నవంబర్6(ప్రజా జ్యోతి)
:కారు ఢీకొని జింక మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చర్లంక రెడ్డి పల్లి గ్రామ స్టేజి జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం చౌడారం అడవి నుండి జింక బయటకు వచ్చి సమయంలో కారు జింకను ఢీ కొట్టింది. రోడ్డు పక్కన పడి ఉన్న జింకను స్థానికులు



వెళ్లి చూసి సరికే చనిపోయిందని తెలిపారు. సంఘటన స్థలానికి అటవీ శాఖ అధికారులు శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాజవ్వ చేరుకొని జింకను పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట పశువైద్య ఆసుపత్రికి తరలించినట్లు ఫారెస్ట్ అధికారి శ్రీకాంత్ తెలియజేశారు.

## కెసిఆర్ ని కలిసిన కొప్పుల మహేష్ రెడ్డి

పరిగి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):
పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ



అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వికారాబాద్, పరిగి అదే విధంగా రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల గురించి సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని వారు తెలిపారు.

## అయ్యప్ప స్వామి మండల దీక్ష చేపట్టిన స్వాములు

పరిగి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):
పవిత్ర కార్తీక మాసం ప్రారంభం కావడంతో వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతం పాంబండపై కోలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో



బుధవారం కుల్కచర్ల అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు, గురు స్వాములు పట్లోల్ల వెంకట్రామిరెడ్డి, మాలె రాములు గౌడ్,కలకొండ చంద్రశేఖర్ (చందు), గున్నె గణేష్, కన్నెస్వామి ఎం.నందు అయ్యప్ప స్వామి మండల దీక్షను చేపట్టారు.పాలమూరు ఈశ్వర్ గురుస్వామి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో తులసి మాలలకు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి స్వాములకు మాలధారణ చేసి దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయుడు టి.శివకుమార్ గౌడ్, అర్చకులు పాల్గొన్నారు.

## వివాహ మహొత్సవ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

– నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంఈఓ హరిచందర్

దోమ నవంబర్ 06 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ వాస్తవ్యులైన వరుడు మంగళి యాదయ్య(కంప్యూటర్ ఆపరేటర్ ఎంపిడీఓ ఆఫీస్), వధువు భానుప్రియ ల వివాహ మహొత్సవం బుధవారం నాడు పటేల్ ఫంక్షన్ హాల్ దిర్సంపల్లి గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు



ఎంఈఓ హరిచందర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.ఆనంద్ కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,షబ్బీర్,చంద్రకాంత్,ఖద్దీర్,కైసర్,అడ్వకేట్ ఇంద్రసేన్,కండక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం గ్రౌండ్ లో పారిశుద్ధ్య పనులు

పరిగి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):
పరిగి మినీ స్టేడియం గ్రౌండ్ లో పారిశుద్ధ్య పనులను పురపాలక చైర్మన్ ముకుంద



అశోక్ కుమార్ పరిశీలించారు. పరిగి పట్టణ కేంద్రంలో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన టపాకాయల దుకాణాలు తీసివేసిన అనంతరం చెత్తాచెదారం ఉండడంతో స్కూల్ విద్యార్థుల తోపాటు ఉదయం సాయంత్రం వాకర్స్ కు పాదాచారులకు ఇబ్బందులు తలెత్తకుండా పారిశుద్ధ్య కార్మికులతో పనులను చేయించడం జరుగుతుందని చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ విభాగం వినోద్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో భోజన తయారీ దారులకు ఆహ్వానం

తాండూర్ నవంబర్ 6 ప్రజా జ్యోతి:
తాండూర్ మండలం జిన్గుర్తి గేటు సమీపములో కొనసాగుతున్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తయారీ దారారుల (ఏజెన్సీ )ని భర్తీ చేసేందుకు నిర్ణయించామని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నిర్వహించేందుకు ఆసక్తిగల వ్యక్తులు ఈనెల 11లోపు తెలంగాణ ఆదర్శ పాఠశాలలో హాజరుకావాలని సూచించారు.




## కాటమయ్య కిట్లతో గీత కార్మికులకు భరోసా

శిక్షణతో పాటు ఉచితంగా కాటమయ్యకిట్ల పంపిణీ
కాంగ్రెస్ హయాంలో కులవృత్తులకు పెద్దపీట
బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం కోసమే కుటుంబ సమగ్ర సర్వే
కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి, నవంబర్ 6, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:
కుల వృత్తులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు అన్నారు.
బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జిల్లా వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గీత కార్మికులకు కాటమయ్య కిట్ల







పంపిణీ కార్యక్రమం నిర్వహించి, జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ పరిధిలో 60 కాటమయ్య కిట్లను లబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ గీతా కార్మికులు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని అలాంటిది ఇంకా ముందు జరగకుండా ఉండడం కోసం ప్రభుత్వం వెనుక బడిన తరగతుల శాఖ తరపున గీత కార్మికులకు శిక్షణఅందించడంతో పాటు ఉచితంగా కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ కాటమయ్య కిట్లు గీత కార్మికులకు ఆత్మస్థైర్యం ఇస్తాయన్నారు. ప్రమాదాల బారిన పడకుండా కాపాడుతాయి అన్నారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగడం కోసం తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కుటుంబ సర్వే వల్ల రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి ప్రభుత్వానికి తెలుస్తుందని దానికి అనుగుణంగా ప్రభుత్వం వారి సంక్షేమం కోసం బతకాలు చేపట్టి వారి ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయునట్లు తెలిపారు. అత్యంత పురాతన వృత్తి ఆయన గీత కార్మిక వృత్తిని ప్రోత్సహించడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గీత వృత్తిలో చెట్లపైనుండి పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం పొందారని అలాంటి సంఘటనలు ఇక ముందు పునరావృతం కాకుండా ఉ ఒడటం కోసం ఎక్సైజ్, బీసీ సంక్షేమ శాఖ ల తరపున గీత కార్మికులకు శిక్షణ ఇచ్చి కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మిక సహకార సంఘాలు గీత కార్మిక సంఘాలు ద్వారా ఈత కళ్ళు, నీరా, తాటికల్లు అమ్ముతూ సుమారు 3500 గీత కార్మిక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వారి కుటుంబాలను వెలుగుల నింపడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలలో గీత కార్మికులు ప్రమాదాల బారిన పడి సుమారు 750 మంది వరకు చనిపోయినట్లు అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు కాటమయ్యకిట్లు ఉ పయోగపడతాయన్నారు. అంతరించిపోతున్న కులవృత్తులను ప్రోత్సహించి ఆధునిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీరా విక్రయ కేంద్రాలను ప్రభుత్వం ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నిరా విక్రయం కేంద్రాలను ప్రోత్సహించడం ద్వారా గీత కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,జిల్లా వెనకబడిన తరగతుల అధికారి జగదీష్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ చంద్, జిల్లా కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షులు ఆశన్న గౌడ్, కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన అఖిల భారత యాదవ సభ్యులు

శేరిలింగంపల్లి, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సదర్ సమ్మేళనంని రాష్ట్ర పండుగగా



గుర్తించి సంబంధిత జిఓ విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన ఆ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ చింతల రవీంద్రనాథ్ యాదవ్.ఈ రోజు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబు రావు యాదవ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో బాబు రావు యాదవ్ మాట్లాడుతూ దీపావళి మరుసటి రోజునుండి జరిగే తెలంగాణ పండుగ యాదవ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిల్చిన సదర్ పండుగను రాష్ట్ర పండగ గుర్తించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే మంత్రి పదవి మరియు నామినేటెడ్ పదవులలో యాదవులకు సముచిత స్థానం కల్పించినట్లయితే యాదవుల మదిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎపట్టికి నిలపడిపోతుంది అని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని అన్నీ జిల్లాల అధ్యక్షులు కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రికి అభినందనలు తెలపాలని ఆదేశించిన బాబు రావు యాదవ్.జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ కుల గణన సంబంధిత అంశాలపై కోర్టు తీర్పుల నేపధ్యంలో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అమలయ్యేందుకు వీలుగా బీసీ డెడికేటెడ్ కమిషన్ను ఏర్పాటు చేసినందుకుగాను, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి గురించి నిరంతరం ఆలోచించి కుల గణన చేపట్టి ఆ రిజర్వేషన్లను సమానంగా అందించాలని దృఢ సంకల్పంతో ఆలోచించిన బీసీల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞత అభివందనాలు తెలిపారు. అలాగే నవంబర్ 6వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మొదలు పెట్టబోతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని యాదవులు అందరు కూడా యాదవ్ అని తప్పకుండా రాపించాలని అఖిల భారత యాదవ మహాసభ తరపున వారు ప్రతి ఒక్క యాదవ కుట్టంబాలను కోరారు. లేనిచో మన తమాషా ప్రకారం రాజకీయంగా, రిజర్వేషన్లలో అన్నిటిలో వెనుక పడిపోయే అవకాశం ఉంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్దుల బాబు రావు యాదవ్ తో పాటు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్రనాథ్ యాదవ్, జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్, ఉ పాధ్యక్షులు రాజేందర్ యాదవ్, బాల మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు యాదవ్, కోశాధికారి దారబోయిన శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శులు కన్నె రమేశ్ యాదవ్, సి లడ్డు యాదవ్,దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్,గండి జగన్ యాదవ్,యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మైల్కొల్ మహేందర్ యాదవ్,గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఏం విజయ్ యాదవ్,ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ యేషాం మనీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ నియమాకాల్లో గీతం విద్యార్థుల హవా..

విజయవంతంగా కొనసాగుతున్న ప్రాంగణ నియామకాలు
60 లక్షల వార్షిక వేతనంతో మైక్రోసాఫ్ట్ కు ఎంపికైన ఇద్దరు గీతం విద్యార్థులు

పటాన్ చెరు/నవంబర్06 (ప్రజాజ్యోతి):
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరోసారి ప్రాంగణ నియామకాలలో మేటిగా నిరూపించుకుంది. ప్రతిష్ఠాత్మక బహుళజాతి సంస్థల భాగస్వామ్యంతో విశేష విజయాలను ప్రదర్శిస్తూ, 2024-25 విద్యా సంవత్సరానికి ప్రాంగణ నియామకాలలో మరోసారి తన సత్తా చాటింది. ఆకట్టుకునే అత్యధిక గరిష్ఠ వార్షిక వేతనం రూ.60 లక్షలతో ఒక విద్యార్థిని ఎంపిక కాగా, మరో ఇద్దరు రూ.51 లక్షల గరిష్ఠ





వార్షిక వేతనానికి ఎంపికయ్యారు.బీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థిని యర్రం అనూష అట్లాసియన్ లో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా మంచి స్థానాన్ని సంపాదించుకుని, 60 లక్షల వార్షిక వేతనాన్ని పొందింది అంతేగాక, తన తోటి విద్యార్థిని కొర్రపాటి సమీనాతో కలిసి మైక్రోసాఫ్ట్ లో రూ.51 లక్షల వార్షిక వేతనంతో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా ఎంపికైంది.
ఈ ప్లేస్ మెంట్ సీజన్ లో గీతం విద్యార్థుల విజయం వారి కృషిని మాత్రమే కాకుండా విశ్వవిద్యాలయం యొక్క బలమైన పరిశ్రమ-విద్యా సంబంధ అనుబంధాలను, అధిక నాణ్యత గల విద్యను అందించడంలో నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇతర బహుళ జాతి సంస్థల ప్రాంగణ నియామకాలలో కూడా గీతం విద్యార్థులు తమ సత్తా చాటుతున్నారు. సిలికాన్ ల్యాబ్ గీతం విద్యార్థి ఒకరిని రూ.22 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేయగా, పెగా సిస్టమ్స్ ఏడుగురు విద్యార్థులకు రూ.15.48 లక్షలు, డెలివరూ ముగ్గురుకి రూ.12.07 లక్షలు, ఒరాకిల్ ఐదుగురికి రూ.10 లక్షలు, రిలయన్స్ జియో బీపీ ఒక విద్యార్థికి రూ.9 లక్షలు, డెలాయిట్ పీపీవో ఐదుగురికి రూ.8.64 లక్షలు, ఏషియన్ పెయింట్స్ ముగ్గురుకి రూ.8.5 లక్షలు, ఐసీఐసీఐ బ్యాంక్ 14 మందికి రూ.8.29 లక్షలు, నౌకరీ.కామ్ ఒక్కరికి రూ.7 లక్షలు, పీజీఎస్ ముగ్గురు విద్యార్థులకు రూ.8 లక్షలు, కీలూప్ ఆరుగురికి రూ.7.2 లక్షలు, వయాప్లస్ ఐదుగురికి రూ.7 లక్షలు, హెచ్ అండ్ ఆర్ బ్లాక్ నలుగురుకి రూ.5.27 లక్షలు, మ్యూసిగ్మా 17 మందికి రూ.5 లక్షలు, ఈవై జీడీఎస్ 49 మందికి రూ.4.83 లక్షలు, యాక్సెంచర్ 92 మందికి రూ.4.5 లక్షలు, టెక్ మహీంద్రా 85 మంది విద్యార్థులను రూ.4 లక్షల వార్షిక వేతనానికి ఎంపిక చేశాయి,కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి ప్రస్తుత ప్లేస్ మెంట్ పై స్పందిస్తూ, 'ఈ ఏడాది మా ప్రాంగణ నియామకాలను అట్లాసియన్, మైక్రోసాఫ్ట్, సిలికాన్ ల్యాబ్స్, పెగా సిస్టమ్స్ వంటి ప్రముఖ బహుళ జాతి కంపెనీలతో ప్రారంభించడం ఆనందంగా ఉంది. మా విద్యార్థులు తమ అసాధారణ నైపుణ్యాలను, పరిశ్రమ అవసరాలను తీర్చడానికి సంసిద్దతను నిరంతరం ప్రదర్శిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు.ఈ అద్భుతమైన ప్రాంగణ నియామకాల గణాంకాలు విద్యా నైపుణ్యం (అకడమిక్ ఎక్సలెన్స్) పట్ల గీతం అంకితభావాన్ని, ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్ లో విజయవంతమైన కెరీర్ కోసం విద్యార్థులను సిద్ధం చేయడంలో దాని నిబద్ధతను చాటి చెబుతున్నాయి వారు అన్నారు.

## సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి

మోమిన్ పేట, నవంబర్ 6(ప్రజాజ్యోతి):
మోమిన్ పేట మండల కేంద్రంలోని అయ్యప్ప కాటన్ మిల్లులో ఏర్పాటుచేసిన భారత ప్రభుత్వ సంస్థ ద్వారా సీసీఐహొ పత్తి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువగా ఉండి, చెత్త చెదారం లేని నాణ్యత గల పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వం పత్తికి మద్దతు ధరను7521కిహొపకల్పిస్తుంది అన్నారు. రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వ సంస్థకు విక్రయించి లాభం పొందాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నేరుగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు కేంద్రానికి వచ్చి విక్రయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మలేష్ యాదవ్, పి ఎ సి యస్ చైర్మెన్ విష్ణువర్దన్ రెడ్డి, మోమిన్ పేట, మర్పల్లి, బంట్వర%శీ% మండల పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్, సురేష్ యాదవ్, పోచారం వెంకటేశం నాయకులు రాములు యాదవ్, మాజీ ఎంపిపి మల్లయ్య, మానయ్య సుభాష్ గౌడ్, సురేందర్, సిరాజ్ ద్దిన్, మల్ రెడ్డి, బాల్ రెడ్డి, ఏరాజ్ పాష, ఏజాజ్ పటేల్, డైరెక్టర్ లు బంటు వెంకటేశం, రవీందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవంబర్ 6 ప్రజా జ్యోతిమోమిన్ పెట్ హొ
ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ






అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు.బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్ 12 చెక్కులను 4 లక్షల76 వేల500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వస్తుందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి, సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, మణెయ్య యాదవ్, సుభాష్ గౌడ్, బాగ్దద్ పటేల్, చంద్రన్న, మల్లారెడ్డి,మహేందర్ చారి, ఏ రాజ్ పాష, వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

- చేవెళ్ల న్యాయవాది రామకృష్ణ
- న్యాయవాది రామకృష్ణ సహకారంతో సీఐ చేతుల మీదుగా బ్యాగుల పంపిణీ

చేవెళ్ల నవంబర్ 06(ప్రజా జ్యోతి):
చేవెళ్ల అంగన్వాడి పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని న్యాయవాది రామకృష్ణ తెలిపారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో అంగన్వాడి కేంద్రంలో



పిల్లలకు న్యాయవాది రామకృష్ణ సహకారంతో బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ పాల్గొని పిల్లలకు బ్యాగులు పంపిణీ చేశారు. బ్యాగులు పంపిణీ చేసిన న్యాయవాది రామకృష్ణను సిఐ అభినందించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... అంగన్వాడి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దవల్గరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ రిపోర్టర్ రాఘవేందర్, కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్, అంగన్వాడి టీచర్, అఫీయ నుర్జహ, అపరంజి, పద్మ పాల్గొన్నారు.

## తెలంగాణ కులగణన దేశానికి ఆదర్శం..!

షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ, నవంబర్ 06 (ప్రజాజ్యోతి):
దేశంలోని తెలంగాణ కులగణన దేశానికి ఆదర్శమని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ మండల పరిధిలోని



రంగాపూర్ లో కులగజన సర్వేకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కులగణన సమగ్ర సర్వేను ఇంటింటా కుటుంబ సర్వేను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, జ్ఞానేశ్వర్, రాజగోపాల్, మహేందర్, రవీందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, హనుమంతరావు, హనుమంత్ గౌడ్, కేశవులు మాజీ, సర్పంచ్ రాజు నాయక్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ పరిదిలోని కళాభారతిని సంధర్శించిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు

- **అధునీకరణ పనులను తనిఖీ చేసి పరిశీలన**
- **కళాభారతి అధునీకరణ పనుల పై ఇంజనీరింగ్ అధికారులకు సలహాలు, సూచనలు.**
- **ప్రజలకు కల్పించాల్సిన వసతి, సౌకర్యాలకు అధికారులకు ఆదేశాలు.**
- **కలెక్టర్ ఆదేశాల మేరకు కళాభారతి అధునీకరణ పనులను చేపట్టిన నగరపాలక సంస్థ మేయర్**
- **కళలను,కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా కళాభారతి అధునీకరణ పనులు.**

కరీంనగర్ బ్యూరో,నవంబర్ 6(ప్రజాజ్యోతి)

కరీంనగర్ జిల్లాలో కళలను కాపాడుతూ కళాకారును ప్రోత్సహించడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ పని చేస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. బుధవారం రోజు నగరపాలక సంస్థ పరిదిలో గల కళాభారతిని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మేయర్ యాదగిరి సునీల్ రావు సంధర్శంచారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన కళాభారతి పునరుద్దరణ పనులను తనిఖీ చేసి పరిశీలించారు. కళాభారతి లో చేయాల్సిన అధునీకరణ పనుల పై ఇంజనీరింగ్ అధికారులకు పలు సలహాలు సూచనలు చేస్తూ అందులో ప్రజలకు కల్పించాల్సిన వసతి సౌకర్యాల పై ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేగవంతంగా పునరుద్ధరణ పనులు



పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీస్కోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ. మున్సిపల్ ఆవరణలో ఉన్న కళాభారతిని అధునీకరించి సంస్కృతిక కళలు, కార్యక్రమాలు జరిగేలా మళ్లీ కళాభారతికి పుర్వవైభవం తీస్కోస్తామని అన్నారు. ఆదిశగా నగరపాలక సంస్థ ఇప్పటికే పునరుద్దరణ పనులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కళాభారతి అధునీకరణ పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని తెలిపారు. ఇందులో భాగంగానే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కళాభారతిని సంధర్శించి పునరుద్దరణ పనులను తనిఖీ చేసి పరిశీలించామని తెలిపారు. నగర ప్రజలకు సౌకర్యవంతంగా కళాభారతిని తీర్చిదిద్దాలని చేపట్టే అధునీకరణ పనుల పై పలు సలహాలు సూచనలు చేసి ఆదేశాలు కూడ జారీ చేశామని స్పష్టం చేశారు. జిల్లా కళలకు జీవం పోసి కళాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ ఇప్పటికే నగరంలోని ఎస్ ఆర్ ఆర్ కళాశాల ఆవరణలో నూతనంగా అమృత వర్షిని ఆడిటోరియం నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అమృత వర్షినీ ఆడిటోరియం అభివృద్ధి దశలో ఉందని తెలిపారు. నూతన ఆడిటోరియం నిర్మాణం చేపట్టినప్పటికీ కళాభారతి కి మళ్లీ పూర్వ వైభవం తెచ్చేందుకు పునరుద్ధరణ పనులను చేపట్టామని వెల్లడించారు. అధునీకరణ పనుల వేగవంతం, కళాభారతి లో కల్పించాల్సిన వసతులు, సౌకర్యాల పై నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు చేశామని తెలిపారు. పునరుద్ధరణ పనులు చేస్తున్న కళాభారతి లో అధునిక పద్దతిలో స్టేజ్ నిర్మాణం, 400 కెపాసిటితో సీటింగ్ అరేంజ్ మెంట్స్, బ్యాగ్రౌండ్, సౌండ్ సిస్టం, సీలింగ్ నిర్మాణం, ఫ్యాన్లు లాంటి తదితర వసతులు సౌకర్యాలతో చక్కటి వెంటిలేషన్ తో కూడిన కళాభారతిని తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. అంతే కాకుండా గతంలో ఉన్న దాదాపు 20 ఏయిర్ కండిషన్ లను వినియోగం లోకి తేవాలన్నారు. స్త్రీ, పురుషులకు వేరు వేరుగా మరుగు దోడ్ల సౌకర్యం కల్పిస్తూ మేకప్ రూంను కూడ అధునీకరించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కళాభారతిని పూర్తి స్థాయిలో అందంగా తీర్చిదిద్ది వినియోగం లోకి తెచ్చేందుకు అవసరమైన అదనంగా నిధులను కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కోరుతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన నిధులు సరిపోకుంటే మరి కొన్ని నిధులను నగరపాలక సంస్థ నుండి వెచ్చించి కళాభారతిని అందంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. జిల్లాలోని కవులు, కళాకారులు, గేయ రచయితలు, గాయకులు, నాటక రంగ కళాకారులు ఇతర చలన చిత్ర జూనియర్ ఆర్టిస్టులు వినియోగించుకునేలా కళాభారతిని పూర్తి స్థాయిలో అధునీకరించి అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని కళలకు జీవం పోసి కళాకారులకు మంచి ప్రోత్సాహం అందిస్తూ జిల్లా కళామతల్లిని కాపాడుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ తుల శ్రీదేవి చంద్రమౌళి నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రొడ్డ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆర్డీవోకు వినతి

హుజురాబాద్, నవంబర్ 6, ప్రజా జ్యోతి :

హుజూరాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డు లో గల ఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన కాలువను ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీవోకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హుజూరాబాద్ పట్టణ నడిబొడ్డున ఉన్నటువంటి ఎస్సారెస్పీకి సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకొని ఇండ్లు నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే చాలా వరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు పెట్టారని అన్నారు. ఈ ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులు పట్టించుకోక పోవడంతో యదేచ్ఛగా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని పలు నిర్మాణాలు చేపడుతున్నారని అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తక్షణమే సదురు నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని లేని పక్షంలో ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులతో పాటు సంబంధిత శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలకు గాని, వివిధ శాఖల కార్యాలయాలకు కేటాయిస్తే నియోజకవర్గ ప్రజలకు మేలు కలుగుతుందని తెలిపారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని

సుల్తానాబాద్ నవంబర్ 6(ప్రజా జ్యోతి)

జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు.
బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సుల్తానాబాద్ మండలంలోని



గర్రెపల్లి, భూపతి పూర్ , ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని , ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని ప్రమాణాల ప్రకారం 17 తేమ శాతం రాగానే వరి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.
మద్దతు ధర పై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తలో చిత్తవుతున్న జీవితాలు

- **మురుగు ఎత్తిన కరుణ చూపని పాలకులు**
- **చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు**
- **ఏండ్లుగా పర్మనెంట్ కానీ కొలువులు**
- **ఎండనక వాననక పనిచేసిన పట్టించుకోని ప్రభుత్వాలు**

హుజురాబాద్, నవంబర్ 6, ప్రజా జ్యోతి :

ఎముకలు కొరికే చలిలోనైనా... ఎండైనా... వానైనా... వారి సేవలు కొనసాగుతూనే ఉంటాయి. తెల్లవారుజామునే వారు విధుల్లోకి చేరుతారు... రోడ్లన్నీ శుభ్రం చేసి మురికి కాలువలో మురుగును ఎత్తిన వారి జీవితాలు చెత్తలో చిత్తవుతున్న పాలకులు మాత్రం వారిపై కరుణ చూపడం లేదు. దుర్వాసన వెదజల్లుతున్న జంతువుల మృత కళేబరాలను ఎత్తివేస్తున్న వారిపై ప్రభుత్వాలు కనికరం చూపడం లేదు. మనం నిద్ర నుండి మేలుకోకముందే రోడ్లన్నీ శుభ్రం చేస్తున్న ఈ మట్టి మనుషులకు మాత్రం అన్నీ కష్టాలే...



చెత్తపై కొత్త సమరం అంటూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుతో అటు క్రికెటర్లు, సినిమా యాక్టర్లతో పాటు కోటీశ్వరులు చీపుర్లు పట్టి రోడ్లను ఊడుస్తూ దేశ పౌరుల సామాజిక బాధ్యతను గుర్తు చేస్తున్నారు. కానీ ఈ మట్టి మనుషులు ఒళ్లంతా మట్టి పూసుకుని వెట్టి చాకిరి చేసిన ఈ పాలకులకు, ప్రభుత్వాలకు పట్టడం లేదు. చాలీచాలని వేతనాలు ఓవైపు, రెండు మూడు నెలలకు ఒకసారి వేతనాలు వస్తుండడంతో ఈ మట్టి మనుషుల వెతలు అన్ని ఇన్ని కాదు. ఇచ్చిందే పైకం... వచ్చిందే జీతం వచ్చిందే జీతంగా సౌకర్యాలకు దూరమై దుర్భర జీవితాలు గడుతున్నారు. గ్రామాలతో పాటు పట్టణాల్లో పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు. ఏళ్ల తరబడి రెక్కలు ముక్కలు చేసుకున్నా... మురికి కాల్వల్లో రోతను ఎత్తి పోసినా... వారి శ్రమను గుర్తించే వారు గానీ, అయ్యో పాపం అనేవారు గానీ లేకుండా పోయారు.

- మసక చీకట్లో... చీపుర్లు చేతపట్టి

జనమంతా.. మగత నిద్రలో ఉంటే.. పారిశుధ్య కార్మికులు మాత్రం తొలి కోడి కూయకముందే తమ విధులు నిర్వర్తిస్తుంటారు. చిమ్మ చీకట్లో... మేల్కొని చీపుళ్ళు పట్టిచేతబట్టి.. తట్టా... పార నెత్తినబెట్టుకొని.. వీధుల్లోకి అడుగులు వేస్తారు. వీధులన్నీ శుభ్రంగా ఊడుస్తారు. కాల్వల్లోని మురుగును సైతం ఓర్పుతో తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేం దుకు వారంతా మురుగు పూసుకుంటారు. హుజూరాబాద్ మున్సిపాలిటీలో సుమారు వంద మంది పైగా పారిశుద్ధ్య కార్మి కులు పని చేస్తున్నారు. ప్రతి రోజు పట్టణంలోని పలు వీధులు, మురికి కాల్వలు శుభ్రపర్చడం వీరి విధి. ఈ క్రమంలో తెల్లవారక ముందే చలికి పలుకుతూ, వర్షంలో తడుస్తూ, ఎండకు ఎండకు తమ విధులను నిర్వర్తిస్తుంటారు. కుక్కలు, పందులు, పక్షులు, పిల్లులు లాంటి జీవాలు చనిపోయి దుర్గంధం వెదజల్లుతున్న ముక్కు మూసుకొని తొలగిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే స్వచ్ఛభారత్ కార్యక్రమానికి మూలాలు వీరే.

- బ్రతుకు భారమై...

పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించే క్రమంలో పారిశుధ్య కార్మికులు అనారోగ్యం కొనితెచ్చు కుంటున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు సరిపడ సబ్బులు, కొబ్బరి నూనెను అందించాలి. దుమ్ము, దూళి నుండి రక్షణ కోసంఖాలకు మాస్కులు, చేతులకు గ్లోజు అంద జేయాలి. కనీసం ఏడాదిలో రెండు సార్లు వైద్య పరీక్షలు చేయించాలి. రెండు జతల దుస్తులు, రెండు జతల చెప్పులు ఇవ్వాలి. కానీ ఈ నిబంధనలు పూర్తిస్థాయిలో అమలైన దాఖలాలు లేవు. రెక్కలు ముక్కలు చేసుకునే ఈ కష్ట జీవులకు నెలకు సరిపడ వేతనం రాకపోవడం, రెండు మూడు నెలలకొకసారి వేతనం అందిస్తుండడంతో కుటుంబాలు నడువక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే వీరికి ఉద్యోగ భద్రత కూడా లేదు. కాలుష్య వాతావరణంలో విధులు నిర్వర్తిస్తూ.. అనారోగ్యానికి గురై మృత్యువాత పడ్డ కార్మికులు ఎంతో మంది ఉన్నారు. మసక చీకటిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ప్రమాదాల




బారిన పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గత కొన్ని రోజుల క్రితం రోడ్లను శుభ్రం చేస్తున్న క్రమంలో కారు ఢీకొని ఇద్దరు మహిళా కార్మికులు మృతి చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఈ మట్టి మనుషుల బాధలను తీర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు.

- నెల రెండు మూడు నెలలకు ఒకసారి వేతనాలు వస్తున్నాయి
- గిన్నారపు మొగిలి, పారిశుద్ధ కార్మికుడు

ఎండనక వాననక పనిచేస్తున్న మాకు రెండు మూడు నెలలకు ఒకసారి జీతం వస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. పందులు కుక్కలు ఎలుకలు చచ్చిపోయి మురుగువాసన వస్తున్న మూతులకు దస్తికట్టుకొని శుభ్రం చేస్తున్న మాపై పాలకులు కనికరం చూపడం లేదు.

- సరిపడా వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం
- వేల్పుల సుకన్య, పారిశుద్ధ్య కార్మికురాలు

సరిపడా వేతనాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. చెత్త ఎత్తి మురుగు కాలువను శుభ్రం చేస్తున్న మాపై ప్రభుత్వాలకు కనికరం కలగడం లేదు. ఇప్పటికైనా నా బాధలు పట్టించుకోని మాకు సరిపడా వేతనాలు ఇవ్వాలి.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు చొప్పదండి విద్యార్థి ఎంపిక

చొప్పదండి, నవంబర్ 6 ( ప్రజా జ్యోతి):
ఈనెల 8వ తేదీ నుండి యధాద్రి జిల్లా భువనగిరిలో లో జరిగే అండర్ -14 రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కబడ్డీ



టోర్నమెంట్ లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థి టీ. తరుణ్ కుమార్ (8 వ తరగతి) ఎంపికైనాడని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణ తెలిపారు. ఈనెల రెండవ తేదీన హుజురాబాద్ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో పాల్గొనే టీ తరుణ్ కుమార్ ను, ఇతనికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయుడు కే. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఈ విద్యార్థిని అభినందించారు.

## సర్వేలో కురుమ అని రాయించండి

చొప్పదండి, నవంబర్ 6 ( ప్రజా జ్యోతి): కుల గణన సర్వేలో కురుమలు అన్ని వివరాలు ఇవ్వాలని జిల్లా కురుమ యువ చైతన్య సమితి కార్యదర్శి రాజన్న తిరుపతి ఒక ప్రకటనలో కోరారు. కులం కురుమ అని, బిసి బి గ్రూప్ అని రాయించాలి. ప్రతి గ్రామంలో కురుమ యువకులు సంఘం దగ్గరికి అందరిని పిలిచి వివరాలు ఎలా ఇవ్వాలో తెలపాలని అన్నారు. కొందరు అవగాహన లేక కురుమ, గొల్ల ఒకటే అనుకుంటున్నారని, యాదవ్ అని కాకుండా కురుమ అని రాయించాలని పేర్కొన్నారు. ఈ మేరకు గ్రామాల్లో కురుమలను ఆయా సంఘాలే చైతన్యపరచాలని విజ్ఞప్తి చేశారు.



## సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా జిల్లాలోని ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించలి

కరీంనగర్ బ్యూరో,నవంబర్ 6 (ప్రజాజ్యోతి)

సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలి,జిల్లాలోని ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించి వివరాలు సేకరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కులగణనలో భాగంగా జిల్లాలో మూడు రోజులపాటు ఇళ్లకు స్టిక్కరింగ్ చేయనున్నారు.బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు



స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్.. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్ పరిశీలించారు.తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని ఆరో వార్డులో, చిగురుమామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో. చిగురుమామిడి మండల కేంద్రంలోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వే విషయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.
సర్వేకు అవసరమైన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని ఇప్పుడే ఇంటి యజమానులకు చెప్పాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ఎంపీడీవో టి. విజయ్ కుమార్, తహసీల్దార్ కె. విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీవాణి, చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్, కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్

- **ప్రజాజ్యోతి కథనానికి స్పందన**
- **బోర్డు తొలగించిన ప్రైవేట్ ఆస్పత్రి యజమాన్యం**

హుజురాబాద్, నవంబర్ 6, ప్రజా జ్యోతి :




ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన అధికారులు ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. ఆసుపత్రి ప్రచారానికి "ఆరోగ్యశ్రీ"అనే శీర్షిక ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన అధికారులు ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయబడును అనే బోర్డును తొలగించాలని సదురు ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యానికి




నోటీసులు జారీ చేయడంతో బుధవారం సదరు ఆసుపత్రి యాజమాన్యం ఆ బోర్డును తొలగించారు.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల టోర్నమెంట్ కు ఎంపిక

చొప్పదండి, నవంబర్ 6 ( ప్రజా జ్యోతి): చొప్పదండిమండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల టోర్నమెంట్ కు ఎంపికైనట్లు స్కూల్ డైరెక్టర్ కెసి రావు తెలిపారు. కరీంనగర్ లో బుధవారం జరిగిన జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించారని పేర్కొన్నారు. అండర్ 14 విభాగంలో నలుగురు విద్యార్థులు సిద్దు, చరణ్జిత్, హిమాన్షు, కార్తికేయ ఎంపికయ్యారు. కాగా అండర్ 17 విభాగంలో శ్రీవత్స, అరవింద్, రాము, పాల్ సురేష్, శివ, అభిలాష్, హేమంత్, మనోహర్, చంద్రశేఖర్, రామ్ చరణ్, వర్మ, అకిరానంద్, సిద్ధార్థ, అనిల్ కుమార్ ఎంపికయ్యారు. మొత్తం 19 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని డైరెక్టర్ వివరించారు. విజయం సాధించిన విద్యార్థులందరినీ ఆయన అభినందించారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.



## కులగణన సర్వేలో అధికారులు పూర్తి సమాచారాన్ని సేకరించాలి : కొత్వాల

పాల్వంచ, నవంబర్ 06 (ప్రజాజ్యోతి) :
కులగణన సర్వేలో సర్వే అధికారులు కుటుంబ యజమాని నుండి సమగ్రంగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల



శ్రీనివాసరావు అన్నారు. సమగ్ర సర్వేలో భాగంగా బుధవారం 1 వార్డు పాత పాల్వంచ గడియకట్టలో చేపట్టిన సర్వేలో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేకు అధికారులకు ప్రజలు సహకరించాలని అన్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు కుటుంబ సభ్యులు పూర్తి స్థాయిలో పారదర్శకమైన సమాచారాన్ని అందించాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సర్వే టీం పాత పాల్వంచ సూపర్ వైజర్ రవి ప్రసాద్, ఆర్ పి లు యాటా అరుణ, పుష్పలత, అంగన్వాడీ టీచర్ నాగమణి, ఎస్ హెచ్ జి సభ్యులు మృదుల, నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలాలతో తనిఖీలు

### గంజాయి, మాదక ద్రవ్యాలను కనిపెట్టేందుకు తనిఖీలు

### తనిఖీలలో పాల్గొన్నటేకులపల్లి సీఐ,ఎస్సై

టేకులపల్లి,నవంబర్06,ప్రజాజ్యోతి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు గంజాయి, మాదకద్రవ్యాల, డ్రగ్స్ లను కనిపెట్టేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలాలతో టేకులపల్లి



మండలంలోని పాత గంజాయి నేరస్తుల , ఇళ్లల్లో, నిర్మానుష్య ప్రదేశాలలో టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై పోగుల సురేష్, జాగిలం హ్యాండ్లర్ వెంకటేష్ విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేస్తూ,అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు.టేకులపల్లి లో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా మా పోలీస్ శాఖ పని చేస్తుందని వారు అన్నారు. ఈ తనిఖీల్లలో టేకులపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన దిండిగల

ఇల్లందు, నవంబర్ 6, ప్రజాజ్యోతి:
మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బుధవారం హైదరాబాద్ లో



బిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పార్టీ నిర్మాణం, జరుగుతున్న పార్టీ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర కార్యక్రమం ఎప్పుడు ప్రారంభించిన భద్రాద్రి జిల్లా నుండి తనతో పాటు వందలాదిమంది యువకులను భాగస్వామ్యం చేస్తానని రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబిజీకెఎస్ నాయకుడు ఎస్. రంగనాథ్, 11వ వార్డు కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, నాయకుడు అబ్దుల్ నబి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు జోహార్లు

టేకులపల్లి,నవంబర్ 06,ప్రజాజ్యోతి :
టేకులపల్లి మండలం వెంకట్యతండాలో కాచనపల్లి అమరవీరుల స్తూపం వద్ద ప్రజా ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు విప్లవ జోహార్లు తెలియజేస్తూ అమరవీరుల స్తూపం వద్ద ఐఎఫ్టియు టేకులపల్లి ఏరియా నాయకుడు దేగటి లాలయ్యజెండా ఎగరవేసే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జా మాట్లాడుతూ నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం తమ జీవితాలను పేదల కోసం ప్రాణాల అర్పించిన అమరవీరులకు జోహార్లు తెలియజేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వాదులను,ప్రజలను తీవ్రమైన నిర్బంధానికి గురిచేస్తూ పరిపాలన



కొనసాగిస్తుందనివారు ఆరోపించారు. మతం పేరుతో, కులం పేరుతో భారత దేశంలో కులాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం చూస్తుందని వారు ఆరోపించారు.ఆల్ అవుట్ ఆపరేషన్ పేరుతో 2025 జనవరి నాటికి నక్సలిజం లేకుండా తుది ముట్టిస్తామని బహిరంగంగా ప్రకటిస్తూన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవించే హక్కులను హరిస్తున్నారని వారు ఆరోపించారు. అయితే స్వతంత్ర భారతదేశంలో 70 ఏళ్ల నుండి ఈ నాటికి పేద ప్రజల సమస్యలను పరిష్కరించకపోగా వారికోసం పోరాడుతున్న విప్లవ నాయకులను, కార్యకర్తలను టార్గెట్ చేసే క్రూరంగా చంపుతూ పాక్షిషమైన ఆనందాన్ని పొందుతున్నారనివారు ఆరోపించారు. కానీ నక్సలిజం అంతం కాలేదనే విషయాన్ని అమిత్ షా గుర్తుంచుకోవాలని అన్నారు.దేశంలో వర్గాలు ఉన్నంతవరకు వర్గ పోరాటాలు ఉంటాయనే సత్యాన్ని మరిచిపోవద్దని హేతువు పలికారు .దేశంలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం చొరవ చూపాలని దాని ద్వారానే పేదరిక నిర్మూలన ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కరించబడతాయని వారు అన్నారు.దోపిడి వర్గాలు,మేధావులు నక్సలిజం పని అయి పోయిందనిసంబరపడుతున్నారని దానికి మరణంలేదని అన్నారు.ఎంతోమంది వీరులు అమరత్వం పొందిన నక్సలిజానికి మరణం లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి గుగులోత్ గుగులోత్ రామచందర్ ఎట్టి నరసింహారావు,ఆంగోతు బాలు,గుగులోతు చంధ్య, ధరావత్ వెంకన్న,కె.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 8వ తేదీ ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి

### సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పిలుపు

టేకులపల్లి, నవంబర్ 06,ప్రజాజ్యోతి :
మండల కేంద్రంలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన సంతు శ్రీ సేవాలాల్ గుడిలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొని ఈ సమావేశంలో వారు మాట్లాడుతు ఎమ్మార్పీ రేట్లు అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సిండికేట్, బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలినీ ఇల్లందు ఎక్సైజ్ ఎస్ఐ సెప్టెంబర్ 24 వతేదీన గురువారం ఫిర్యాదు చేసినప్పటికీ ఇల్లందుఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న సిండికేట్ వ్యవస్థ బెల్టు షాపులు యధావిధిగా నడిపిస్తున్నారు అని వారు ఆరోపించారు. కాబట్టి వారిపై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోకపోవడం వలన సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈ నెల8వతేదీన శుక్రవారం నాడు జరిగే ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి సేవాలాల్ సేన నాయకులు నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఇల్లందు పట్టణంతో పాటు టేకులపల్లి, గుండాల, పలు మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నాయాని లైసెన్స్ షాపులకు అనేక ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఆ నిబంధనాలకు తూట్లు పొడుస్తూ ధనార్జనే ధ్యేయంగా ఇల్లందు, ఇతర మండల కేంద్రాలలో ప్రత్యేక గోదములను ఏర్పాటు చేసి, వైన్ షాపుల్లో అమ్మవలసిన మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. సిండికేట్, బెల్ట్ షాపుల యాజమాన్యం కుమ్మక్కై ఒక్కొక్క క్వాటర్, బీరు బాటిల్లపై సుమారు 50 నుండి 60 రూపాయలు అదనంగా మద్యం ప్రియులపై అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.మద్యాన్ని అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన,ఆదివాసి,దళిత, కూలి, కార్మిక తదితర వర్గాల ప్రజలపై అధిక భారం పడుతుందని వారు అన్నారు. ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న గుండాల, ఆళ్లపల్లి, టేకులపల్లి, ఇల్లందు మండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఇక్కడ 1/70 యాక్టు,పిసా చట్టాలు అమల్లో ఉన్నా ఈ చట్టాలకు విరుద్ధంగా ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్ట్ షాపులు అడ్డు అదుపు లేకుండా పుట్టగొడుగుల్లాగా నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు.నిరక్షరాశులైన గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల్ని మోసగిస్తున్నారాని ఆరోపించారు.పట్టణ ప్రాంతాలలో,మారుమూల గ్రామాలలో వీధి, వీధినా అర్ధరాత్రి సమయంలో కూడా మద్యం లభిస్తుంది
దీని పట్టించుకునే అధికారులే లేరని వారు ప్రకారం ఎమ్మార్పీ ధరకే మద్యాన్ని ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి వైన్స్ షాపుల్లో అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల



ఆరోపించారు. దీనివలన ఏజెన్సీ గ్రామాల ప్రజలు ప్రధానంగా మేజర్, మైనర్ యువకులు అధికంగా మద్యానికి బానిసలై గ్రామాలలో, కుటుంబాలలో గొడవలకు దారితీసి ప్రాణాలు తీసే అంతదాకా వెళు తున్నాయని వారు ఆరోపించారు. కావున సిండికేట్ దళారి వ్యవస్థను రద్దు చేసి వారి ఆగడాలను అరికట్టాలని వారు ఆరోపించారు. లైసెన్స్ వైన్ షాపులను ప్రభుత్వ నిబంధనల జరగబోయే పరిణామాలకు సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ ,జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జర్పుల లాలు నాయక్,బోడ శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసిపై తప్పుడు ఆరోపణలను మానుకోవాలి

ఇల్లందు, నవంబర్ 6, ప్రజాజ్యోతి:
ఎఐటియుసిపై కొన్ని సంఘాలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను మానుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు కోరారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కార్మికుల అనుమతితోనే యునియన్ చందా రికవరీ చేశామని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం పిఎల్ఆర్ బోనస్ (దీపావళి) కార్మికులు యూనియన్ లకు చందా రాయడం ఆనవాయితీగా వస్తుందని, బోనస్ సాధించిన ఎఐటియుసికి కార్మికులు చేసిన సహకారాన్ని ఐఎన్టియుసి జీర్ణించుకోలేక ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇల్లందు ఏరియా కార్మికులు అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో స్వచ్ఛందంగా సంతకాలు చేశారని, వారి అనుమతితోనే చందా రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఎఐటియుసికి కార్మికుల్లో వస్తున్న ఆదరణను ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ఎఐటియుసి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గుర్తింపు సంఘం హెూదాలో కంపెనీ వారు చందా కటింగ్ చేసి ఇచ్చే ఆనవాయితీ ఉందని తెలియని మిడి మిడి జ్ఞానం ఉన్న ఐఎన్టియుసి నాయకులు అని ఎద్దేవా చేశారు. కంపెనీ రికవరీ చేయమని ఉన్నత స్థాయి అధికారుల నుంచి ఉత్తర్వులు జారీ చేశారని, ఆ ఉత్తర్వులు ఆలస్యంగా రావడం, కొన్ని టెక్నికల్ కారణాల వల్ల యూనియన్ చందా



టెంపుల్ కోడ్ ద్వారా రికవరీ జరిగిందని పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలుసుకోలేని వారు కార్మికులను తప్పు దొవపట్టిస్తున్నారని, ఎఐటియుసి ఎప్పుడు కార్మికుల పక్షాన ఉంటుందని, వారి అభిప్రాయాలను గౌరవిస్తుందని, కార్మికులకు నష్టం జరిగే విధంగా ఎఐటియుసి ఎప్పుడు పనిచేయదని తెలిపారు. 105 ఏళ్ళుగా ఏఐటియుసి కార్మికుల గుండెల్లో స్థానం సంపాదించందని, ప్రభుత్వాలు ఉంటేనే కనబడే సంఘం ఎఐటియుసి కాదని, గెలిచిన, ఓడినా కార్మికుల సమస్యలపై స్పందిస్తూనే ఉంటుందన్నారు. ఎ ఎండకు ఆ గొడుగు పట్టే వారు నేడు కార్మిక నాయకులుగా చేలామని అవుతున్నారని దుయ్యబట్టారు. నిబద్ధత, నిర్మాణం కలిగిన నాయకులు ఎఐటియుసి నాయకులు అని అన్నారు. దీపావళి బోనస్ సందర్భంగా యూనియన్ కు చందా రాసిన ప్రతి కార్మికుడికి ధన్యవాదాలు తెలిపారు.

## డ్రగ్స్ మహమ్మారికి విద్యార్థులు దూరంగా ఉండాలి

### – సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా

కొత్తగూడెం, నవంబర్ 09, ప్రజాజ్యోతి:
డ్రగ్స్ మహమ్మారికి విద్యార్థులు దూరంగా ఉండాలి, మతుకు బానిసై జీవితాలను అంధకారం చేసుకోవద్దని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు అయన ముఖ్య




అతిథిగా హాజరై మాట్లాడారు. గంజాయి, కొకైన్, నల్లమందు, మద్యం వంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా ప్రవేశిస్తున్న ప్రస్తుత పరిస్థితిలో వాటిని నియంత్రించే బాధ్యత కేవలం పోలీసులదో, ప్రభుత్వానిదో కాదని ప్రతి పౌరిడిపై ముఖ్యన్గా విద్యార్థులు, యువకులకులపై బాధ్యత ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు, అసాంఘిక శక్తులకు ఆకర్శితులైతే భవిష్యత్తు ఉండదని, తల్లి దండ్రులకు మనోవేదన మిగిలిసిన వారవుతారని అన్నారు. డ్రగ్సుకు బానిసై చాల మంది యువకులు, విద్యార్థులు తమ భవిష్యత్తులు కోల్పోయారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### –ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 06, ప్రజాజ్యోతి:
పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహకారంతో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగూడెం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ నందు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు, కళ్ళ పరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియోతెరపి, గుండె సంభంధిత పరీక్షలు, రక్త పరీక్షలు చేసే విధంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భర్తీ అయినప్పుడు కఠినమైన శిక్షణతో, పూర్తి శారీరక సామర్థ్యంతో, ఆరోగ్యంగా శిక్షణా కేంద్రాల నుండి ప్రజలకు సేవలు అందించడానికి బయటకు రావడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత విధులలో చేరినప్పటి నుండి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుంది అన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, అందుమూలంగా పోలీసు అధికారులు, సిబ్బంది యొక్క ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందని అన్నారు. అందుకే జిల్లాలో పనిచేసే







పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సబ్ డివిజన్ల వారీగా పోలీసు అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని సూచించారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సబ్ డివిజన్లోని పోలీస్ అధికారులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,%ఎ%తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, పట్టణంలోని ప్రముఖ వైద్యులయిన నాగరాజు, కృష్ణ ప్రసాద్, రంగారావు, రాజశేఖర్, ప్రవీణ్, సీఐలు వెంకటేశ్వర్లు కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఇంద్రశేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్,కృష్ణారావు, నరసింహారావు,లాల్ బాబు మరియు ఇతర పోలీసులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

ఇల్లందు, నవంబర్ 6, ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ప్రారంభమైంది. ఈ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం



కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 6,7,8 తేదీలలో హౌస్ లిస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 9 నుంచి కుటుంబ సర్వే ఒక్కో ఎన్యుమరేటర్కు 150 ఇండ్ల కేటాయించడం జరిగిందని, ప్రతి రోజూ పది ఇండ్ల సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) అని, సర్వేలో 56 ప్రశ్నలతో ప్రభుత్వం ఒక కుటుంబ యజమాని నుంచి 75 అంశాలకు సంబంధించి వివరాలు సేకరించేందుకు ఫార్మాట్ను తయారు చేసిందని పేర్కొన్నారు. సర్వేకు వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి, ఆర్ఐ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సైబర్ జాగరుగత దివస్ కార్యక్రమం ఏర్పాటు

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 06, ప్రజాజ్యోతి:
తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో జిల్లా సైబర్ క్రైమ్స్ కో-




ఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం సైబర్ జాగురుకత దివస్ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అవగాహనా కార్యక్రమాన్ని చుంచుపల్లిలోని సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్,సింగరేణి ఎంప్లాయిస్ అసోసియేషన్, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు దాదాపు 100 మంది పాల్గొన్నట్లు జిల్లా సైబర్ క్రైమ్స్ కోఆర్డినేషన్ సెంటర్ ఇన్స్పెక్టర్ జితేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త విధానాలతో అమాయకుల ఖాతాల నుండి నగదును ఏ విధంగా కాజేస్తున్నారో వివరించారు.డిజిటల్ అరెస్టులు,కస్టమర్ కేర్ మోసాలు,ఇన్సూరెన్స్ సంబంధిత మోసాలు,ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, మోసపూరిత ఆన్లైన్ లింకులు, ఓటిపి ఫ్రాడ్స్ మరియు మొదలగు విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందని సీఐ తెలిపారు.అదేవిధంగా 1930 టోల్ ఫ్రీ నంబరు పనిచేయు విధానం, గోల్డెన్ అవర్ యొక్క ప్రాధాన్యత గురించి వివరించడం జరిగిందన్నారు.ఈ మధ్యకాలంలో ఎక్కువగా నమోదవుతున్న సైబర్ నేరాల గురించి ప్రత్యేకంగా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే గ్రహించి సరైన సమయంలో స్పందించగలిగితే సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ద్వారా అట్టి నేరస్తుల ఖాతాలను ఫ్రీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.

## గ్రూప్-XXX పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా , నవంబర్ 6 , ( ప్రజాజ్యోతి ).
జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించనున్న గ్రూప్-××× పరీక్షల నిర్వహణపై సాయంత్రం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 17, 18 వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ %×××% పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణకు జిల్లా కేంద్రంలో 24 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 8124 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తితే ప్రాథమిక చికిత్స అందించడానికి వీలుగా పరిక్ష కేంద్రాలలో వైద్య సిబ్బందిని, మందులను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని, జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు సమయానికి చేర్చేందుకు వీలుగా ఆయా రూట్లలో సరిపడినన్ని ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు.
ఈ సమావేశంలో డీఈఓ రవీందర్ రెడ్డి, పరీక్షల ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి గంగారెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్ అహ్మద్ ఖమర్, ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలి

### – జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 06(ప్రజా జ్యోతి): జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను సత్వరమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 2024–25 సీజన్ కు సంబంధించిన వరి కొనుగోలుపై బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్– ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300





రూపాయలు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. 126 వరి కొనుగోలు కేంద్రాలకు గాను 34 ఐకెపి, 61 పిఏసిఎస్, 31 డీసీఎంఎస్ ఏజెన్సీల ద్వారా 108 కేంద్రాల్లో దొడ్డు రకం వరి ధాన్యం, 18 కేంద్రాల్లో సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు ఆరబెట్టిన, చెత్త, తేమ లేకుండా ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా రైతులకు సూచించాలని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు గోనె సంచులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో రైతులందరూ రైస్ మిల్లర్లతో అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో ఉంటూ వరి కొనుగోలును వేగవంతం చేస్తూ, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరే విధంగా వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## మామునూరు ఎయిర్‌పోర్టుకు ఇక మహర్దశ

మొదటిపేజీ తరువాయి..

తాత్కాలిక ఏర్పాట్ల కన్నా భవిష్యత్ అవసరాలను దృష్టిలోపెట్టుకొని ఎయిర్ పోర్ట్ నిర్మాణపనులు పూర్తిచేయాలని సూచించారు. సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మామునూర్ ఎయిర్ పోర్ట్‌పై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతీ 15 రోజులకోసారి పనుల పురోగతిపై తాను సమీక్ష చేస్తానని మంత్రి తెలిపారు. విమానాశ్రయాన్ని నిర్మించి వదిలేయకుండా విమానాల రాకపోకలపై దృష్టిపెట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఉన్నతాధికారులకు సూచించారు. వరంగల్ ఎయిర్ పోర్ట్‌ను ఉడాన్ పథకంతో అనుసంధానం చేసి ఇతర పెద్ద పట్టణాలతో రాకపోకలకు అనువుగా మార్చాలన్నారు. యునెస్కో సైట్ రామప్ప, భద్రకాళీ, వెయ్యిస్తంభాల దేవాలయం ఇతర కాకతీయ కట్టడాలతోపాటు టెక్స్ టైల్ పార్క్ అవసరాలు, భవిష్యత్ పరిశ్రమలకు అనుగుణంగా ఎయిర్ పోర్ట్‌ను తీర్చిదిద్దాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి స్వయంగా మామునూర్‌కు వచ్చి ఎయిర్ పోర్ట్ స్థితిగతులను పరిశీలిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

## కేశవాపూర్ రిజర్వాయర్ టెండర్ రద్దు

మొదటిపేజీ తరువాయి..

గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదని రేవంత్ సర్కార్ చెబుతోంది. గత ప్రభుత్వం హయాంలో ఈ టెండర్లను మెఘా కంపెనీ దక్కించుకుంది. అయితే టెండర్లను దక్కించుకున్నప్పటికీ పనులు చేపట్టకుండా మేఘా కంపెనీ వదిలేసింది. 2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు



చేపట్టలేమని.. 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటి వరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్?, హిమాయత్ సాగర్? నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# ఇంటింటి సర్వేకు సహకరించండి

**-బీసీ కులగణన దేశానికి ఆదర్శం.**

**-ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం..**

**-సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రజల కుల,ఆర్థిక, ఉపాధి,రాజకీయ స్థితిగతులపై అంచనా**

**-రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.**

**-దేశానికి రోల్ మోడల్ బీసీ కులగణన.**

**-నీలం మధు ముదిరాజ్**

**-లాంఛనంగా చిట్కుల్ గ్రామంలో ప్రారంభం**





పటాన్ చెరు/నవంబర్06(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంభ సర్వే-బీసీ కులగణన,దేశానికే ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంభ సర్వేను మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. ముందుగా చిట్కుల్ గ్రామ శివారులో ఉన్నా చాకలి ఐలమ్మ విగ్రహనికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంభ సర్వేకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ సర్వే తో కులాల వారిగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీ రిజర్వేషన్ లను పెంచడానికి బీసీ కులగణన దోహదపడుతుందన్నారు. బీసీ కులగణనతో బీసీలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సర్వే ఆర్థిక స్థితిగతుల అంచనాతో ఆయా వర్గాల వారికి ఉపాధి ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. బ్రిటిష్ కాలంలో 1931 వ సంవత్సరంలో జరిగిన కులగణన తర్వాత దేశంలో మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టామని వివరించారు. బీసీలకు అన్ని రకాల ప్రాధాన్యత పెంచే ఉద్దేశంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఛాలెంజ్ గా తీసుకొని ఈ కార్యక్రమాన్ని మొదలయ్యేలా సూచనలు ఇచ్చారని తెలిపారు.
ఈ సర్వే నిర్వహణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 85 వేలకు మంది పైగా ఎమ్యునరేటర్లను నియమించామని ఒక్కొక్క ఎమ్యునరేటర్ 150 కుటుంబాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తారన్నారు. ఒక్కొక్క కుటుంబ సర్వే పూర్తి చేయడానికి అరగంటకు పైగా సమయం పడుతుందని తెలిపారు. ప్రజలు ఎమ్యూనరేటర్లకు పూర్తిగా సహకరించి తమ సమగ్ర వివరాలను అందించాలని కోరారు. మన కుటుంబాల ఆర్థిక స్థితిగతుల వివరాల్ని ప్రభుత్వానికి అందజేసేందుకు కష్టపడుతున్న సిబ్బందికి కాంగ్రెస్ కార్యకర్తలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ జనగణన దేశానికే రోల్ మోడల్ అని కొనియాడారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో బీసీ కులాల లెక్క తేలడంతో పాటు బీసీ వర్గాలకు రాజకీయ రిజర్వేషన్ల అవకాశాలు పెరుగుతాయి అన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులపై అంచనాకు వచ్చి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడానికి వీలు పడుతుందన్నారు. ముఖ్యంగా కులవృత్తుల లెక్క తేలడంతో పాటు వారికి ఆయా కులవృత్తుల్లో ప్రోత్సాహం అందించి ఆర్థిక సహాయం అందించడానికి మార్గం సులువవుతుందని స్పష్టం చేశారు.
ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందించే విధంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ,మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మంత్రి కొండా సురేఖ లాచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డీఫీఓ శ్రీధర్ రావు,పటాన్ చెరు తహశీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి,ఎంపీవో హరి శంకర్ గౌడ్, చిట్కుల్ ఈఓ కవితతో పాటు జిల్లా, మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ వివిధ మండల, బ్లాక్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సంస్కారం లేని విద్య నిరర్ధకం

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
### గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా గొల్ల అంజయ్య పదవి స్వీకారం
### స్వాతంత్ర ఉద్యమం లో గ్రంధాలయ పాత్ర కీలకం
### గ్రంధాలయాల ద్వారా మేధస్సు అభివృద్ధి
### మేధావులంతా గ్రంధ పటనం చేసినవారే

సంగారెడ్డి, నవంబర్ 6 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:
సంస్కారం లేని విద్య నిరర్ధకమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా గొల్ల అంజయ్య పదవి బాధ్యతల చేపట్టిన





ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయం లో చైర్మన్ పదవి బాధ్యతల స్వీకార కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన గుల్ల అంజయ్య మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని పీఎస్ఆర్ గార్డెన్ లో రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో నేను, నాది, నా కుటుంబం, నా సంపాదన అనే భావం ఉంటున్నదని ఇది ఆందోళనకరమని పేర్కొన్నారు. గతంలో ప్రజలలో మనం అనే భావన ఉండేదని మనం అనే భావన ఏకతకు బాటలు వేస్తుందన్నారు. పిల్లలకు విద్యతో పాటు సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలన్నారు .సంస్కారం లేని విద్య నిరర్థకం అన్నారు. విద్యతోపాటు విద్యార్థులకు ఏది మంచి ఏది చెడు అని తెలుసుకునే వివేకం అందించేది పుస్తకాలు మాత్రమేనని అన్నారు. మన దేశ స్వతంత్ర ఉద్యమంలో గ్రంధాలయాలు కీలకంగా పనిచేశాయన్నారు. గ్రంధాలయాల ద్వారా చదువుకొని ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారు అన్నారు. ప్రతి వ్యక్తిలో ప్రశ్నించే తత్వం ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వం పెరిగితే విప్లవాలు వస్తాయన్నారు .అదే ప్రశ్నించే తత్వం పెరిగితే ప్రజాస్వామ్యం పరిడ విల్లుతుందన్నారు. దీంతో దేశం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందన్నారు. నేడు ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ లకు బానిసలు అవుతూ పుస్తకాలకు దూరమవుతున్నారన్నారు. పత్రికల్లో వచ్చే ప్రాధాన్యమైన వార్తలు సంపాదకీయం చదవడం లేదని వాట్సప్ చూస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మనిషి జీవన విధానాన్ని పుస్తకాలు మారుస్తాయని ఆ తర్వాత కుటుంబమే మారుస్తుందని తెలిపారు. మహనీయులంతా పుస్తకాలతో గడిపి సమాజానికి మార్గదర్శకులుగా మారారన్నారు. రాజకీయాలంటే ఎన్నికలు ఓట్లు కొనుగోలు పదవులు కాదని భవిష్యత్తు గురించి ఆలోచన ఉండాలని సమాజానికి సేవ చేయాలనే తపన ఉండాలన్నారు. సి ఆర్ ఎఫ్ నిధులతో గ్రంథాలయాలకు పుస్తకాలు తెప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి గ్రంథాలయాల అభివృద్ధికి సహకరిస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పుస్తకాల కొరత ఉందని గత పది సంవత్సరాల నుండి గ్రంథాలయ సెస్ సెస్ ప్రభుత్వం నుండి రావడం లేదన్నారు. సిబ్బంది నియామకాలు లేక గ్రంధాలయాల నిర్వాహనకు ఇబ్బంది ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రంధాలయాల లో సమూల మార్పులు తీసుకొచ్చి రాబోయే రెండేళ్లలో జ్ఞాన సమాజాన్ని నిర్మిస్తామన్నారు. మండలానికి గ్రంథాలయం ఏర్పాటు చేయడంలో రాము ఎల్లప్పుడు ముందు ఉంటామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, నాయకులు సంగమేశ్వర్, పృథ్వీరాజ్ , మల్లికార్జున్, పెద్ద ఎత్తున జిల్లా నలుమూలల నుండి కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రక్షణ చట్టంపై పీసీఐ సిఫారసులను అమలుచేయాలి

-కేంద్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్
-మరింత చైతన్యం ప్రదర్శించాలని పీసీఐకి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్6(ప్రజాజ్యోతి):
దేశంలో జర్నలిస్టుల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) చేసిన సిఫారసులను అమలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఐఎఫ్ డబ్ల్యూ జే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో మీడియా సిబ్బందిపై తప్పుడు కేసులు బనాయించడం, నిర్బంధాలు, బెదిరింపులకు గురి చేయడంపై ప్రెస్ కౌన్సిల్ సభ్యులు గుర్బీర్ సింగ్ రూపొందించిన నివేదికను పీసీఐ ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలో జర్నలిస్టుల రక్షణ, భద్రత కోసం జాతీయ చట్టాన్ని ప్రకటించడం, ప్రెస్ కౌన్సిల్ యాక్ట్ ను సవరిస్తూ అధికారాలు ఇవ్వడం, ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియాతో వ్యవహరించే విధానంపై పోలీసులకు అవగాహన కల్పించడం, చట్టాన్ని అమలు చేసే సంస్థల ప్రవర్తనా నియమావళిని క్రోడీకరించాలని కేంద్రానికి పీసీఐ సిఫారసు చేసిందన్నారు. వీటిని ఆమోదిస్తూనే జర్నలిస్టుల రక్షణ విషయంలో ప్రెస్ కౌన్సిల్ మరింత చైతన్యంతో వ్యవహరించాలని సూచించారు. అవసరమైతే సుమోటోగా కేసులు నమోదు చేసి విచారించాలని కోరారు. అలాగే ఇటీవల పీసీఐ తెలంగాణకు చెందిన కొన్ని జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించిందనీ, అది అసంబద్ధంగా ఉందని అన్నారు. ఎలాంటి దరఖాస్తులు స్వీకరించకుండా, రాష్ట్ర ప్రభుత్వ జీవో 239 ప్రకారం గుర్తింపు పొందిన సంఘాలకు కాకుండా ఇష్టానుసారంగా ప్రెస్ కౌన్సిల్ లో కేవలం ఒక యూనియన్ కే ప్రాతినిధ్యం ఇవ్వడం సరికాదని అన్నారు. ఈ అంశాన్ని పీసీఐ మరోసారి పరిశీలించి ఇతర సంఘాలకూ అవకాశం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గవర్నర్‌తో సిఎం రేవంత్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్‌భవన్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. 2025లో చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని గవర్నర్‌ను సీఎం కోరారు. ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్‌ను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.



# సమగ్ర సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 06 (ప్రజా జ్యోతి):
జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే కు ఇండ్లకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 26 ఇష్కాన్ బాద్ కాలనీలో, వికారాబాద్ మండలం గొట్టిముక్కుల గ్రామం లో సమగ్ర కుటుంబ సర్వే ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక ఇంటిలో ఎంత మంది కుటుంబ సభ్యులు, ఎన్ని కుటుంబాలు ఉన్నాయని వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఇంటి



సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య , ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, బుదవారము నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని



ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని అన్నారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని తెలిపారు. జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలు జారీ చేశారు. సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఆకస్మికతనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ఎం పి డి ఓ, తహసీల్దార్, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967